

సమావేశంలో మాట్లాడుతున్న ప్రభాకర్‌రెడ్డి

చంద్రమౌళికి సీఎం నివాళి

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి /జూపాడుబంగ్లా

తిరుమల తిరుపతి దేవస్థానాల (టీటీడీ) ఈవో ఎవి.ధర్మారెడ్డి కుమారుడు చంద్రమౌళిరెడ్డి అలియాస్ శివ (28) చిత్రపటానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నివాళు లర్పించారు. గురువారం మధ్యాహ్నం గన్నవరం విమానాశ్రయం నుంచి ఓర్వకల్లు విమానాశ్రయానికి చేరుకుని అక్కడి నుండి హెలికాప్టర్ ద్వారా జూపాడుబంగ్లా మండలం పారుమంచాలకు సీఎం చేరుకున్నారు. ధర్మారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఓదార్చి ధైర్యం చెప్పారు. ధర్మారెడ్డి, ఆయన సతీమణి, కుటుంబ సభ్యులతో ప్రత్యేకంగా మాట్లాడారు. అనంతరం హెలికాప్టర్ ద్వారా ఓర్వకల్లు విమానాశ్రయానికి చేరుకుని అక్కడి నుండి విమానం ద్వారా రేణిగుంట విమానాశ్రయానికి తిరిగివెళ్ళారు. ముఖ్యమంత్రితో పాటుతో రాష్ట్ర కార్మికశాఖ మంత్రి గుమ్మనూరు జయరాం, జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సామూన్, నంద్యాల ఎంపీ పోచ బ్రహ్మానంద రెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, ఎమ్మెల్యేలు కాటసాని రామిరెడ్డి, కాటసాని రాంభూపాల్ రెడ్డి, హఫీజ్ ఖాన్, తోగూర్ ఆర్థర్, ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి, కాపు రామచంద్రారెడ్డి, టిటిడి చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి, శాప్ చైర్మెన్ బైరెడ్డి సిద్దార్థ రెడ్డి, రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ టి విజయ్ కుమార్ రెడ్డి, సీఎమ్ అడిషనల్ సెక్రటరీ ధనుంజయ రెడ్డి, జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ఉన్నారు.

అశ్రునయాల మధ్య చంద్రమౌళి అంత్యక్రియలు



కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న సిఎం జగన్

టీటీడీ ఈవో ఎ.వి.ధర్మారెడ్డి కుమారుడు చంద్రమౌళిరెడ్డి అలియాస్ శివ (28) అంత్యక్రియలు అశ్రునయాల మధ్య గురువారం ఉదయం ముగిశాయి. చంద్రమౌళి మృతదేహాన్ని పారుమంచాలకు ప్రత్యేక అంబులెన్స్‌లో బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు చెన్నై నుంచి తరలించారు. గురువారం ఉదయం ధర్మారెడ్డి స్వగృహం వద్ద చంద్రమౌళి పార్థివ దేహానికి వైసిపి సీనియర్ నాయకులు, టిటిడి చైర్మన్ వై వి సుబ్బారెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే ఆర్థర్, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్, కర్నూలు మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి, నందికొట్కూరు సమన్వయకర్త, శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి, టీడీపీ నేత గౌరు వెంకట్‌రెడ్డి, బీజేపీ నేత బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి నివాళులు అర్పించారు. అనంతరం ప్రత్యేక వాహనంలో ధర్మారెడ్డి పొలానికి తీసుకెళ్లి అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మారెడ్డి కుటుంబ సభ్యులను పలువురు ఓదార్చి ధైర్యం చెప్పారు.

మహిళ వినతి...స్పందించిన సీఎం

ధర్మారెడ్డి కుటుంబాన్ని పరామర్శించి తిరిగి వెళ్తున్న సమయంలో ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్‌ను కలిసిన పారుమంచాల గ్రామానికి చెందిన మహిళ జయమ్మ, తన కుమారుడు యోగి కిడ్నీ సమస్యతో బాధపడుతున్నాడని, డయాలసిస్ చేయించుకుంటూ ఇబ్బందులు పడుతున్నట్లు సీఎంకి తన కుమారుడి అనారోగ్య సమస్య వివరించింది. అంతేకాక కుమారుడికి అవసరమైన వైద్య సహాయం, పెన్షన్ మంజూరు చేయాలని ముఖ్యమంత్రిని అభ్యర్థించింది. వెంటనే స్పందించిన సీఎం నంద్యాల జిల్లా కలెక్టర్‌కు తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు.

సిఎం పర్యటన సాగిందిలా...

2:50 – ఓర్వకల్లు విమానాశ్రయానికి చేరుకున్నారు.
3:00 – హెలికాప్టర్ ద్వారా పారుమంచాలకు చేరుకున్నారు.
3.25 – ధర్మారెడ్డి ఇంటికి చేరుకున్నారు.
4.10 – హెలికాప్టర్ ద్వారా ఓర్వకల్లు విమానాశ్రయానికి వెళ్లారు.
4.25 – ఓర్వకల్లు విమానాశ్రయానికి చేరుకున్నారు.
4.30 – విమానంలో రేణిగుంటకు పయనం అయ్యారు.

ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటం

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె.ప్రభాకర్‌రెడ్డి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కోటీశ్వరులకు ఊడిగం చేస్తూ.. పేద, మధ్యతరగతి ప్రజానీకంతో పాటు, వ్యాపార వర్గాలను సైతం సమస్యలతో ముంచేత్తుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అప్రజాస్వామిక విధానాలకు వ్యతిరేకంగా పోరాటమే ఆయుధంగా ఉద్యమించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె.ప్రభాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం కర్నూలు కార్మిక కర్షక భవనంలో సిపిఎం జిల్లా విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి కె.ప్రభాకర రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్పొరేట్లకు అనుకూలంగా వ్యవహరిస్తోందని, ప్రజల నుండి వ్యతిరేకత రాకుండా ప్రజలను మతం పేరుతో చీల్చే ప్రయత్నం చేస్తుందని అన్నారు. బిజెపిని గెలిపిస్తే దేశవ్యాప్తంగా పేదరికాన్ని నిర్మూలిస్తామని, నిరుద్యోగాన్ని రూపుమాపుతామని, మహిళలపైన అత్యాచారాలు, హత్యలు జరగకుండా అరికడతామని గొప్పలు చెప్పిన మోడీ, అధికారంలోకి వచ్చిన ఎనిమిదేళ్లలో దేశంలో మహిళలపైన హత్యలు, అత్యాచారాలు, నిరుద్యోగం, మత ఘర్షణలు, ప్రజల పైన పన్నుల భారాలు విపరీతంగా పెంచిందన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం తమ అసలు సిసలైన అజెండా ఒకే దేశం, ఒకే మతం, ఒకే సంస్కృతి అనే నినాదాన్ని బలవంతంగా అమలు చేయించే ప్రయత్నం చేస్తోందని తెలిపారు. అందులో భాగంగానే దేశవ్యాప్తంగా హిందూ, హిందీ, హిందుస్థాన్ వైపుగా వారి అడుగులు వేస్తున్నారని తెలిపారు. ఫెడరల్ వ్యవస్థని నాశనం చేస్తుందని విమర్శించారు. గుజరాత్ ఎన్నికల్లో కేంద్ర ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరించిందని రూ. లక్షల కోట్లు కేటాయించి, మతాన్ని అడ్డుపెట్టుకుని గెలిచిందన్నారు. నవరత్నాలు తప్ప మరో రత్నం రాష్ట్ర ప్రభుత్వానికి కనపడడం లేదని, అభివృద్ధి శూన్యం అని తెలిపారు. సిపిఎం పార్టీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజల పైన వేస్తున్న ఆర్థిక భారాలకు వ్యతిరేకంగా కార్మిక హక్కులకు, కర్షక హక్కుల కోసం ప్రజలందరికీ మెరుగైన విద్యా, వైద్యం, మౌలిక వసతుల కోసం సమరశీలంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పిఎస్.రాధాకృష్ణ, కెవి.నారాయణ, జిల్లా నాయకులు ఎన్. అలివేలు, ఆనంద్ బాబు, నగేష్, గురు శేఖర్, నగర కార్యదర్శులు రాముడు, రాజశేఖర్ పాల్గొన్నారు.

డిపిఒను డిఐజి సెంథిల్ కుమార్ వార్షిక తనిఖీ

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

వార్షిక తనిఖీలలో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయం (డిపిఒ)ను కర్నూలు రేంజ్ డిఐజి ఎస్. సెంథిల్ కుమార్, జిల్లా ఎస్పి సిద్దార్థ్ కౌశల్‌తో కలిసి గురువారం తనిఖీ చేశారు. ఈ క్రమంలో ముందుగా పోలీసు గార్డు సిబ్బంది డిఐజికి గౌరవ వందనం చేశారు. వార్షిక తనిఖీలో భాగంగా డిపిఒలోని అన్ని విభాగాల పనితీరు గురించి డిఐజి సమీక్షించారు. డిపిఒ, ఆర్మ్‌డురిజర్వుడు, డిసిఆర్‌బి రికార్డుల నిర్వహణ గురించి పోలీసు అధికారులను అడిగి తెలుసుకున్నారు. వార్షిక పనితీరు , నివేదికల గురించి అడిగి తెలుసుకున్నారు. సంతృప్తి వ్యక్తం చేశారు. డిసిఆర్‌బి విభాగంలో మహిళల పై జరిగే నేరాలు, ఎస్‌సి, ఎస్‌టి, నేరాలు, ఇతర ముఖ్యమైన రికార్డుల డేటాను పరిశీలించారు. వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు సమాచారాన్ని అప్‌డేట్ ఉండే విధంగా చూడాలన్నారు. ఎఆర్‌విభాగంలో డిపాజిట్ చేసిన ఆయుధాల డేటా, మోటార్ ట్రాన్స్ పోర్టు(మీఉ), స్పెషల్ పార్టీ, పిఎస్‌ఒ లు, మాబులేషన్, బిడి టీం, మినరల్ వాటర్, జిమ్, పోలీసు క్వాటర్స్, పరేడ్ నిర్వహణ గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ డిఎస్‌పి ఇలియాజ్ బాషా, డిపిఒ ఎఒ సురేష్ బాబు, డిసిఆర్ బి సిఐ గుణశేఖర్ బాబు ఉన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న డిఐజి సెంథిల్ కుమార్

24లోపు పూర్తి చేయండి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఓటర్ జాబితా సవరణకు వచ్చిన క్లైమ్స్, అబ్జెక్షన్స్ పరిశీలన ప్రక్రియ ఈనెల 24వ తేదీలోగా పూర్తి చేయాలని డిప్యూటీ సిఇఒ వేంకటేశ్వరరావు ఆదేశించారు. గురువారం అమరావతిలో నుండి ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుండి జిల్లా రెవెన్యూ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఓటర్ల జాబితా సవరణ పై ఆయన సమీక్షించారు. ఇప్పుడు ఫీల్డ్ లెవెల్‌లో వెరిఫై చేసే ప్రక్రియను కూడా బూత్ స్థాయి అధికారులు మూడు రోజులలో పూర్తి చేసి నివేదికలు పంపాలనిఅన్నారు. ప్రభుత్వ కళాశాలలు, విద్యాసంస్థల్లో యువ ఓటర్లు నమోదుకు మనం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి కొత్తగా ఎన్రోల్ చేసిన ఓట్లను కూడ త్వరగా డిస్పోజ్ చేయాలన్నారు. ఓటర్ల జాబితాలో డుప్లికేట్, అర్హత లేని వారిని తొలగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి నాగేశ్వరరావు, జిల్లా పరిషత్ సిఇఒ నాసరరెడ్డి, డ్వామా పిడి అమర్నాథ్‌రెడ్డి, ఎలక్షన్ సూపరిడెంట్ మురళి తదితరులు పాల్గొన్నారు.

గ్రౌండ్ ట్రూతింగ్ పనులు పూర్తి చేయాలి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

వైఎస్‌ఆర్ శాశ్వత భూహక్కు భూ సర్వేలో భాగంగా జనవరి 15 నాటికి పూర్తి కాని గ్రామాల్లో గ్రౌండింగ్ పూర్తి చేయాలని భూపరిపాలన ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ ఆదేశించారు. గురువారం ఆయన అమరావతిలో నుండి జిల్లా జాయింట్ కలెక్టర్ ఇతర రెవెన్యూ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కర్నూలు జిల్లాలో రీసర్వే గురించి జాయింట్ కలెక్టర్ రామసుందర్ రెడ్డి మాట్లాడుతూ జెనిసిస్ అనే సంస్థ ద్వారా రీసర్వే చేయిస్తున్నామన్నారు. త్వరితగతిన రీసర్వే పూర్తి చేస్తామని జాయింట్ కలెక్టర్ సిసిఎల్‌ఎకు వివరించారు. జిల్లాకు సంబంధించి భూహక్కు పత్రాలు ప్రింటింగ్ మొదలు పెడుతున్నామన్నారు. ఒక వారంలోపు జిల్లాకు పంపిస్తామని సిసిఎల్‌ఎ తెలిపారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

ఆధునిక సాంకేతిక రంగంలో ప్రాధాన్యత

- ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

గణిత పితామహుడు శ్రీనివాసరామానుజన్ 135వ జయంతి పురస్కరించుకొని గురువారం పలు విద్యాసంస్థల్లో జాతీయ గణిత దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఆధునిక సాంకేతిక రంగంలో గణితానికి ఎంతో ప్రాధాన్యత ఉందని ట్రిపుల్ ఐటిడిఎం డైరెక్టర్ ప్రొఫెసర్ సోమయాజులు తెలిపారు. గురువారం రాయలసీమ యూని వర్సిటీలో గణిత విభాగం ఆధ్వర్యంలో జాతీయ గణిత దినోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా వర్సిటీ వైస్ ఛాన్సలర్ ఎ. ఆనందరావు ట్రిపుల్ ఐటి డిఎం డైరెక్టర్ ప్రొఫెసర్ సోమయాజులు పాల్గొని మాట్లాడారు. ప్రస్తుత దైనందిన జీవితంలో గణితం ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. తమ ఆలోచనలకు మరింత మెరుగు పరుచుకుని ఉన్నత స్థానాలకు చేరుకునేందుకు కృషి చేయాలని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ రెక్టార్ సంజీవరావు, రిజిస్ట్రార్ మధుసూదన్‌వర్మ, గణిత శాస్త్ర విభాగ అధిపతి పుచ్చవెంకట సుందరానంద అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



కెజిబివిలో విద్యార్థులతో డిఇఒలు రంగారెడ్డి, అనురాధ

కెజిబివిలో జిల్లాస్థాయి వేడుకలు: కల్లూరులోని లక్ష్మీపురం కెజిబివి పాఠశాలలో జిల్లాస్థాయి గణిత దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా కర్నూలు నంద్యాల జిల్లాల విద్యాశాఖ అధికారులు వెంకట రంగారెడ్డి, అనురాధలు పాల్గొన్నారు. విద్యార్థులు సైన్స్‌పై ఉన్న భయాందోళన తొలగించుకోవాలని వారు పేర్కొన్నారు. జిల్లా సైన్స్ ఆఫీసర్ రంగమ్మ,, ప్రొఫెసర్ హరికృష్ణతోపాటు కెజిబివి పాఠశాల స్పెషల్ ఆఫీసర్ అధ్యాపకులు పాల్గొన్నారు.

అబ్దుల్ కలాం ఫౌండేషన్ పాఠశాలలో: నగరంలోని స్థానిక అబ్దుల్‌కలాం ఫౌండేషన్ పాఠశాలలో ఘనంగా గణిత దినోత్సవం నిర్వహించారు. పాఠశాల హెచ్‌ఎం విజయలక్ష్మి ఉపాధ్యా యులు ఇబ్రహీంల ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు.

టంగుటూరు ప్రకాశం పంతులు పాఠశాలలో: రోజా వీధిలో ఉన్న ప్రకాశం పంతులు పాఠశాలలో గణితది నోత్సవం నిర్వహించారు. పాఠశాల హెచ్‌ఎం.విజయ్ కుమార్ రామానుజన్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

నారాయణ పాఠశాలలో: కర్నూలు స్థానిక మాధవినగర్‌లోని నారాయణ పాఠశాలలో ఘనంగా గణిత దినోత్సవం నిర్వ మించారు. ప్రిన్సిపల్ అల్తాఫ్, ప్రభుత్వ బిఇడి కళాశాల గణిత అధ్యాపకులు మనంరాజు, పాల్గొని విద్యార్థులు తయారుచేసిన పలురకాల గణిత అంశాల ప్రాజెక్టులను పరిశీలించి అభినందించారు.

సిల్వర్ జూబ్లీ డిగ్రీ కళాశాలలో: సిల్వర్ జూబ్లీ డిగ్రీ కళాశాలలో జాతీయ గణిత దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వివి.సుబ్రహ్మణ్య కుమార్ గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేసి అభినందించారు. వైస్ ప్రిన్సిపల్ ప్రసాద్ రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో: ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.కళావతి తోపాటు వైస్ ప్రిన్సిపల్ ఎ. సత్యనారాయణ కళాశాల అధ్యాపకులు పాల్గొని విద్యార్థులకు అభినందనలు తెలిపారు. వ్యాసరచన వక్తృత్వ పోటీలలో గెలుపొందిన విజేతలకు మెమెంటోలను అందజేశారు.

రవీంద్ర మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో: నగర శివారులోని కర్నూలు రవీంద్ర మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ గణిత దినోత్సవం వేడుకలను బిటెక్ ద్వితీయ విద్యార్థులు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, వైస్ ప్రిన్సిపల్ ఉషశ్రీలు పాల్గొని గణిత విశిష్టతను వివరించారు.



ఆర్‌యులో మాట్లాడుతున్న విసి ఆనందరావు, వేదికపై ట్రిపుల్ ఐటి డిఎం సోమయాజులు

రామానుజన్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్ : కర్నూలు మాధవినగర్ నందలి రవీంద్ర ఇంగ్లీషు మీడియం స్కూలు ,రెవెన్యూకాలనీ నందలి రవీంద్ర టాలెంట్ స్కూల్స్ వందు కరస్పాండెంట్ పిబివి. సుబ్బయ్య ఆధ్వర్యంలో శ్రీనివాస రామానుజన్ జన్మదిన సందర్భంగా గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ముఖ్య అతిథిగా డి. ఈశ్వరయ్య హాజ రయ్యారు. ఆయన మాట్లాడుతూ సాధారణంగా పిల్లలకు లెక్కలంటే భయం కాని, లెక్కలకు రామానుజన్ పేరు వింటేనే లెక్కలు భయపడి చేరువవుతాయని చమత్కరించారు. రామానుజన్ జీవితచరిత్రను వివరించారు. కరస్పాండెంట్ పిబివి.సుబ్బయ్య మాట్లాడుతూ భారతదేశం గణితం నందు ప్రథమస్థానం వహించిందని తెలియజేశారు. విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు డి.ఈశ్వరయ్య బహుమతి ప్రదానం చేశారు. వైస్ ప్రిన్సిపాల్ శారదదేవి, కో-ఆర్డినేటర్స్ అక్తర్బేగం, సుభద్ర, బాలు, నాగేంద్ర, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొని జయంతి వేడుకలను జయప్రదం చేశారు.



ఈశ్వరయ్యను సన్మానిస్తున్న పిబివి.సుబ్బయ్య

శ్రీశంకరాస్‌లో : శ్రీ శంకరాస్ డిగ్రీ కళాశాలలో గణిత శాస్త్ర దినోత్సవాన్ని కళాశాల డైరెక్టర్ బి.హరికిషన్, ప్రిన్సిపల్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. హరికిషన్ గణితాన్ని నిజజీవితంలో ఎలా ఉపయోగించుకోవాలో విద్యార్థులకు తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు విద్యార్థులకు క్విజ్,సెమినార్లు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కళాశాల అకాడమిక్ అడ్వైజర్ వసంత కుమారి, గణిత శాస్త్ర అధ్యాపకులు మాధవి, బషీర్ , సవిత, మధు శేఖర్, ఇంగ్లీష్ అధ్యాపకురాలు సుమలత , విద్యార్థులు పాల్గొన్నారు.



రామానుజన్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పిస్తున్న అధ్యాపక బృందం

గణితంలో రాణిస్తున్న సాయి సుప్రియ

ప్రజాశక్తి -సి బెళగల్ : మండలంలోనీ కెజిబివి స్కూలుకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థిని సాయి సుప్రియ గణితంలో రాణిస్తోంది. ఈ గురువారం గణిత మేధావి రామానుజన్ జయంతిని పురస్కరించుకొని ఆ విద్యార్థినికి ఎస్‌ఒ జ్యోతి, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గణిత మేధావి సామర్థ్యాలపై అవగాహన కల్పించి గణితంలో రాణించాలని విద్యార్థులను కోరారు.



సాయిప్రియ

ఘనంగా పివి రావు వర్ధంతి

ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్

మాల మహానాడు సంఘం ఆధ్వర్యంలో గురువారం ఎ-క్యాంప్‌లో డివిఎంసి కార్యాలయంలో కీర్తిశేషులు పివిరావు 17వ వర్ధంతి నిర్వహించారు. పివి రావు చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. అనంతరం మాధవ స్వామి మాట్లాడుతూ పివిరావు ఒక సామాజిక సైనికుడన్నారు. నిరంతరం అంబేద్కరిజాన్ని నిలబెట్టడానికి పరితపించిన యోధుడన్నారు. ఐఎఎస్ ఉద్యోగాన్ని తృణపాయంగా వదులుకొని కులాల మధ్య పెరుగుతున్న అంతరాలను పారదోలడానికి ఉదయించిన వేకువ పొద్దు పివిరావు అని కొనియాడారు. పివిరావు ఆశించినట్లుగా దళితులంరి ఐక్యత కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డివిఎంసి సభులు రాజశేఖర్ , జిల్లా విజిలెన్స్ , మానిటరింగ్ కమిటీ ఎస్‌సి, ఎస్‌టి సభ్యుల సాయి ప్రదీప్, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు మాధవస్వామి, చెన్నకేశవులు , చిట్టెమ్మ, మాధవ కృష్ణుడు పాల్గొన్నారు

అశోక ఉమెన్స్ కాలేజీకి జాతీయస్థాయి అవార్డు

-అటల్ అచ్చీవ్‌మెంట్-2022'లో 'బెస్ట్ ప్లేస్‌మెంట్స్

-అవార్డు అందుకున్న చైర్మన్ అశోక్ వర్ధన్ రెడ్డి

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

కర్నూలు అశోకా ఉమెన్స్ ఇంజనీరింగ్ కాలేజీకి బెస్ట్ ప్లేస్మెంట్‌లో జాతీ య స్థాయి అవార్డు వచ్చింది. ఈ నెల 21న న్యూఢిల్లీ లోనీ విజ్ఞాన భవన్‌లో అటల్ అచ్చీవ్ మెంట్ అవార్డ్స్-2022ను నిర్వహించారు. టాప్ గ్యాలెంట్ మీడియా ఆధ్వర్యంలో న్యూ ఢిల్లీ లోని 'విజ్ఞాన్ భవన్' ప్లీనరీ హాలులో నిర్వహించిన ఈ 'అటల్ అచ్చీవ్మెంట్-2022 అవార్డ్స్ కార్యక్రమంలో 'అశోకా' ఉమెన్స్ ఇంజనీరింగ్ కాలేజ్ నకు లభించిన ఈ 'బెస్ట్ ఉమెన్స్ ఇంజనీరింగ్ కాలేజ్ ఫర్ ప్లేస్మెంట్స్ ఇన్ ఎపి అవార్డును కేంద్ర మంత్రులు పశుపతి కుమార్ పరాస్ , పరుషోత్త మ్ రూపాలా చేతుల మీదుగా 'అశోకా' కాలేజ్ చైర్మన్ కె.అశోక్ వర్ధన్ రెడ్డి అందుకున్నారు. గురువారం కాలేజీలోనిర్వహించిన ప్రెస్ మీట్‌లో చైర్మన్ అశోక్ వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ మా కళాశాలకు ఈ అత్యున్నత 'అటల్ అచ్చీవ్మెంట్' అవార్డు రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.



-కేంద్ర అవార్డు అందుకున్న చైర్మన్ అశోక్ వర్ధన్ రెడ్డి

2021 ఉత్తమ కథల్లో కెంగార మోహన్ 'విషనాగు'

ప్రజాశక్తి- కర్నూలు కల్చరల్

2021 సంవత్సరంలో ప్రచురించిన అత్యుత్తమ దళితకథల్లో కర్నూలు జిల్లాకు చెందిన సాహితీస్రవంతి రాష్ట్ర అధ్యక్షులు కవి కెంగార మోహన్ రాసిన విషనాగు అనే కథ ఎంపికైందని సాహితీ స్రవంతి జిల్లా అధ్యక్ష ప్రధానకార్యదర్శులు శ్రీనివాసమూర్తి, ఆవుల బసప్పలు తెలిపారు. ఉభయరాష్ట్రాల్లో వచ్చిన ఉత్తమ కథలను చిందూనేల పేరుతో దళితకథా వార్షిక-2021ని జంబూ సాహితీ ప్రచురించింది. ఈ సంకలనంలో ఆంధ్రప్రదేశ్ నుండి సతీష్ చందర్ , ఎండ్లపల్లిభారతి, ఇండస్ మార్టిన్, కెంగారమోహన్ లకథలు ఎంపికయ్యాయి. కథాసంకలనంలో కెంగార మోహన్ రాసిన విషనాగు కథ ఎంపికైంది. చిందూ నేలదళిత కథా వార్షిక - 2021 సంకలనంలో ఈ నెల 29న హైదరాబాద్ బుక్ ఫెయిర్‌లో ఆవిష్కరించనున్నారు.





డైరెక్టర్ సోమయాజులుతో చేసుకున్న ఎంఒయు చూపుతున్న మోహన్

ట్రిపుల్‌ఐటి డిఎంతో పుల్లయ్య కళాశాల ఎంఒయు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కర్నూలులోని జగన్నాథ గట్టు సమీపంలో ఉన్న ట్రిపుల్ ఐటి డిఎం విద్యాసంస్థల అధినేత జి.పుల్లయ్య , రవీంద్ర ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం ఎంఒయు కుదుర్చుకున్నాయి. ఆ సంస్థ డైరెక్టర్ సోమయాజులతో రవీంద్ర ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ జివిఎం మోహన్ కుమార్ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. అధ్యాపకులకు ఆధునిక సాంకేతిక శిక్షణ మెలుకువలు , కరికులం అభ్యాసన అంశాలపై ట్రిపుల్‌ఐటిడిఎం విద్యా సంస్థ శిక్షణ ఇవ్వనుంది. ఈ సందర్భంగా జివిఎం మోహన్ కుమార్ మాట్లాడుతూ తమ విద్యాసంస్థ ఇలాంటి అవగాహన ఒప్పందం కుదుర్చుకోవడం పట్లమరింత కీర్తి ప్రతిష్టలు పొందుతుందన్నారు



ట్యాబులు అందుకున్న విద్యార్థినిలతో ఎమ్మెల్యే డాక్టర్ జె.సుధాకర్

ట్యాబ్ లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్

ప్రజాశక్తి -కోడుమూరు

కోడుమూరు జిల్లాపరిషత్ హై స్కూల్‌లో విద్యార్థులకు ఎమ్మెల్యే డాక్టర్ జె.సుధాకర్ గురువారం ట్యాబ్‌లను పంపిణీ చేశారు. మన రాష్ట్ర ప్రభుత్వం పేదవిద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేస్తున్న ట్యాబ్స్‌ను విద్యార్థులకు ఉన్నత పాఠశాలలో విద్యాశాఖ, అధికారులతో , వైసిపి నాయకులతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యేకు ఉపాధ్యాయులు , విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రైవేటు స్కూళ్లకు దీటుగా గవర్నమెంట్ స్కూల్లో గొప్పగా తీర్చిదిద్దడంలో మన ముఖ్యమంత్రికే సాధ్యమన్నారు. ఏ రాష్ట్రంలో చేయలేని విధంగా విద్యారంగంలో మన రాష్ట్రంలో మాత్రం చేసి చూపిస్తున్నా ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు కంఠాపదంగా థాంక్యూ సీఎం సార్, థాంక్యూ సీఎం సార్ అంటూ ఆనందంతో కేకలు వేశారు. ఎంఇఒ అనంతయ్య, జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, శ్రీనివాసయాదవ్, రాజశేఖర్ రెడ్డి, భీమేశ్వర్ రెడ్డి, విజయ్ యాదవ్, ప్రతాప్‌రెడ్డి, లాయర్ ప్రభాకర్, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నగరంలో భారీ అగ్నిప్రమాదం

నిల్వ ఉంచిన బాణాసంచా పేలి యువకుడు మృతి

పలువురికి గాయాలు

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

కర్నూలులో ఓ గదిలో నిల్వ ఉంచిన బాణాసంచా ప్రమాదవశాత్తు పేలి యువకుడు మృతి చెందిన ఘటన గురువారం మధ్యాహ్నం కర్నూలు నగరంలో చోటు చేసుకుంది. ఈ ఘటనలో ఒక యువకుడు మృతి చెందగా మరికొంతమందికి తీవ్ర గాయాలయ్యాయి. కర్నూలు నగరం సీతారాంనగర్ లోని ఓఇంటిలో నిత్యజీవరాజు అలియాస్ బాణాలరాజు అనే వ్యక్తి గత కొంతకాలంగా బాణా సంచ వ్యాపారం చేస్తున్నాడు. ఇటీవల దీపావళి పండుగ సందర్భంగా తెచ్చుకున్న బాణాలు మిగిలిపోగా వాటిని తన ఇంటి పైభాగం అంతస్తులో బాణాసంచాను నిల్వ ఉంచాడు. గురువారం మధ్యాహ్నం 1:30 గంటల సమయంలో బాణాసంచా నిల్వ ఉన్న గృహంలో ఒక్కసారిగా భారీ ఎత్తున బాణాసంచా పేలడంతో భయంకరమైన శబ్దం చుట్టుపక్కల వారిని భయభ్రాంతులకు గురిచేసింది. ఈ ఘటనలో ప్రేమ సందేశ్ అనే యువకుడు అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. మరో యువకుడు ప్రేమ సందేశ్ తీవ్ర గాయాల పాలయ్యాడు. స్థానికులు ఘటనకు సంబంధించి ఫైర్ స్టేషన్‌కు పోలీసులకు సమాచారం అందించడంతో హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని మంటలను ఆర్పారు. ఈ మేరకు నాలుగో పట్టణ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.



ప్రమాదంలో మృతి చెందిన బాలరాజు

మైనార్టీ కాలనీకి రోడ్డు సౌకర్యం

ప్రజాశక్తి - ఆదోని



పరిసర ప్రాంతాలను పరిశీలిస్తున్న మున్సిపల్ ఇంజినీర్

పట్టణ శివారులోని మైనార్టీ కాలనీకి రోడ్డు సౌకర్యం కల్పిస్తామని మున్సిపల్ ఇంజినీర్ నాగభూషణం రెడ్డి, వైసిపి నాయకులు జయ మనోజ్ రెడ్డి తెలిపారు. గురువారం 40వ వార్డు నిజాముద్దీన్ కాలనీ, మైనార్టీ కాలనీ ప్రాంతాలను పరిశీలించారు. మైనార్టీ కాలనీకి రోడ్డు సౌకర్యం లేకపోవడం వల్ల ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు గతంలో ఫిర్యాదు చేశారు. స్పందించిన మున్సిపల్ అధికారులు పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మైనార్టీ కాలనీకి రాకపోకలు సాగించేందుకు కంపచెట్లు అడ్డంగా ఉండడం వల్ల రోడ్డు నిర్మాణానికి ఆటంకం కలుగుతోందని తెలిపారు. త్వరలోనే జెసిబి ద్వారా కంప చెట్లు తొలగించి కొత్త రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుడతామని చెప్పారు. కౌన్సిలర్ ఫయాజ్ అహ్మద్, బాలాజీ ఉన్నారు.

బాబుతోనే రాష్ట్రాభివృద్ధి

- 'ఇదేం ఖర్మ'లో టిడిపి నాయకులు

ప్రజాశక్తి - కౌతాళం



'ఇదేం ఖర్మ' నిర్వహిస్తున్న నాయకులు

రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని తెలుగు యువత జిల్లా కార్యదర్శి దివాకర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు చెన్న బసప్ప, మోహన్ రెడ్డి కోరారు. గురువారం మండలంలోని బాపురం, దమ్ములదిన్నె, అగసలదిన్నె క్లస్టర్ ఇన్‌ఛార్జీ అడివప్ప గౌడ్, ఎరిగిరి గ్రామంలో క్లస్టర్ ఇన్‌ఛార్జీ వెంకటపతి రాజు ఆధ్వర్యంలో 'ఇదేం ఖర్మ... మన రాష్ట్రానికి' నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. జగన్‌మోహన్ రెడ్డి పాలనలో అభివృద్ధి శూన్యమన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కూడా కల్పించలేని పరిస్థితుల్లో ప్రభుత్వం ఉందన్నారు. రాష్ట్ర ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నా, ప్రజలకు మంచి పాలన అందించాలన్నా చంద్రబాబు నాయుడు రావాలని పేర్కొన్నారు. రమేష్ గౌడ్, వెంకన్న గౌడ్, నాగరాజు గౌడ్, రాజానందు, షేక్షావలీ పాల్గొన్నారు.

క్యాంపు కార్యాలయంతో పనులు వేగవంతం

- శ్రీమఠం మేనేజర్ శ్రీనివాసరావు

ప్రజాశక్తి - మంత్రాలయం



ప్రసాదాలను తనిఖీ చేస్తున్న మేనేజర్

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన శ్రీరాఘవేంద్రస్వామి మఠం నిర్వహణలో ఉన్న వివిధ శాఖల్లో క్యాంపు కార్యాలయం ఏర్పాటు చేసుకుని పనుల వేగవంతం చేసేందుకు చర్యలు చేపట్టినట్లు శ్రీమఠం మేనేజర్ ఎస్‌కె.శ్రీనివాసరావు తెలిపారు. గురువారం శ్రీమఠం నిర్వహణలో ఉన్న అన్నపూర్ణ భోజన శాలలో భక్తులకు వండిన ప్రసాదాలను తనిఖీ వితరణ సక్రమంగా జరగాలని సూపరింటెండెంట్ ప్రహ్లాదరావును ఆదేశించారు. అంతకుముందు భక్తులకు అద్దె గదులు కేటాయించే సిఆర్ఒ కార్యాలయాన్ని తనిఖీ చేసి విధులు బాధ్యతగా నిర్వహించాలని, భక్తులు ఇబ్బందులు పడకుండా గదులు కేటాయించాలని తెలిపారు. ప్రతి శాఖలో క్యాంపు కార్యాలయం ఏర్పాటు చేసుకుని తన విధులతో పాటు ఆ శాఖకు సంబంధించిన విధుల పట్ల సిబ్బందిని అప్రమత్తం చేస్తామని పేర్కొన్నారు. పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థుల ఆదేశాలతో కొత్త ఆలోచనకు శ్రీకారం చుట్టామని తెలిపారు.

ప్రమాదకరంగా ఉన్న గుంతలను పూడ్చాలి

- సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - ఆదోని



రోడ్డు దుస్థితిని పరిశీలిస్తున్న నాయకులు

పట్టణంలోని కోట్ల విజయ భాస్కర్ రెడ్డి నగర్‌లో తాగునీటి పైపులైన్ వాల్వ్ ఏర్పాటు కోసం తవ్విన గుంతలను వెంటనే పూడ్చాలని సిపిఎం సీనియర్ నాయకులు మహానంద రెడ్డి, పట్టణ కార్యదర్శి లక్ష్మన్న, కార్యదర్శివర్గ సభ్యులు గోపాల్, నాయకులు కృష్ణమూర్తి డిమాండ్ చేశారు. గురువారం పైపులైను ప్రదేశాన్ని సిపిఎం బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గుంతలు తవ్వి నెల రోజులవుతుండడంతో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత మున్సిపల్ అధికారులు స్పందించి తాగుచినీటి పైప్‌లైన్ వాల్వ్ ఏర్పాటు చేయాలని, మరమ్మతులు చేపట్టాలని, తవ్విన గుంతలను వెంటనే పూడ్చాలని కోరారు.

విద్యారంగానికి పెద్దపీట...

- వైసిపి ఇన్‌ఛార్జీ గుమ్మనూరు నారాయణ స్వామి

ప్రజాశక్తి-ఆలూరు

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విద్యారంగానికి పెద్ద పీట వేస్తున్నారని వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ గుమ్మనూరు నారాయణస్వామి తెలిపారు. గురువారం స్థానిక జూనియర్ కళాశాల ఆడిటోరియంలో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వైసిపి ప్రభుత్వం ప్రస్తుత కాలానికి అనుగుణంగా విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేస్తోందని తెలిపారు. ఎంపిపి కురువ శ్రీరాములు, వైసిపి మండల కన్వీనర్ వీరేష్, ఎంఇఒ కోమలదేవి, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ వీరేష్ పాల్గొన్నారు. **గోనెగండ్ల**లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. 15 పాఠశాలల నుంచి 974 మంది 8వ తరగతి విద్యార్థులకు మంజూరయిన ట్యాబ్‌లను వైసిపి నియోజకవర్గ సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్‌మోహన్ రెడ్డి పంపిణీ చేశారు. పాఠశాలలో నిర్వహించిన క్విజ్ పోటీల విజేతలు, సైన్స్ ఎగ్జిబిషన్‌లో పాల్గొన్న విద్యార్థులకు జ్ఞాపికలను అందజేశారు. ఎంపిడిఒ ప్రవీణ్ కుమార్, ఎంఇఒ వినోద్ కుమార్, ఎంపిపి నసురుద్దీన్, ఎమ్మిగనూరు మున్సిపల్ వైస్ ఛైర్మన్ నజీర్ అహ్మద్, మార్కెట్ యార్డు వైస్ ఛైర్మన్, ఎస్‌బి.మన్సూర్, మాజీ సర్పంచి నాగేష్ నాయుడు, వైసిపి యూత్ నాయకులు బందే నవాజ్, కైరవాడి బందే, దొరబాబు, కాశీ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు అయ్యస్వామి, పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ పాముల ఉస్మాన్ పాల్గొన్నారు.



ఆలూరులో ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న గుమ్మనూరు నారాయణస్వామి



గోనెగండ్లలో ట్యాబ్‌లను పంపిణీ చేస్తున్న నాయకులు

సిఎం పుట్టినరోజు వేడుకలు దిగ్విజయం

- కృషి చేసిన వారికి కృతజ్ఞతలు

- వైసిపి యువ నాయకులు జయమనోజ్‌రెడ్డి

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వేడుకల విజయంతానికి కృషి చేసిన వారందరికీ వైసిపి యువ నాయకులు జయమనోజ్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. గురువారం ఆయన నాయకులు చంద్రకాంత్ రెడ్డి, గోపాల్ రెడ్డితో కలిసి మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పట్టణంలో నిర్వహించిన వేడుకలను దిగ్విజయం చేసిన వైసిపి నాయకులకు, ఛైర్మన్లకు, స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్లకు, సర్పంచులకు, ఎంపిటిసిలకు, కౌన్సిలర్లకు, జడ్‌పిటిసిలకు కృతజ్ఞతలు తెలిపారు. 19న అక్షరశ్రీ పాఠశాలలో జోనల్ స్థాయి ఆటపోటీలు, 20న ఎస్‌కెడి కాలనీ 4వ రోడ్డులోని పార్కు చుట్టూ మొక్కలు నాటడం, 21న డివిజన్ స్థాయి ఆటలపోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేసినట్లు తెలిపారు. 354 మందితో రక్తదాన శిబిరం, ప్రభుత్వాస్పత్రిలో పాలు, పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేసినట్లు చెప్పారు. రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ ఛైర్మన్ డాక్టర్ మధుసూదన్, పట్టణ అధ్యక్షులు దేవా, మీడియా ఇన్‌ఛార్జీ వెల్లాల మధుసూదన శర్మ, బీసీ నాయకులు దస్తగిరి నాయుడు, కౌన్సిలర్లు రఘునాథరెడ్డి, చిన్న, చలపతి, నాయకులు గంగాధర్, రామకృష్ణ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైసిపి యువ నాయకులు జయమనోజ్ రెడ్డి



బీవీకి కృతజ్ఞతలు తెలుపుతున్న నాయకులు

టిడిపి కడిమెట్ల గ్రామ కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు రూరల్

మండలంలోని కడిమెట్లలో టిడిపి నూతన కమిటీని ఎన్నుకున్నారు. గురువారం టిడిపి అధ్యక్ష, కార్యవర్గ సభ్యులను మాజీ ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బీవీ.జయనాగేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా సూర్యనారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులుగా శేకన్న, ప్రధాన కార్యదర్శిగా ఉరుకుంద గౌడ్, కార్యనిర్వాహక కార్యదర్శిగా మాల చిన్న ఈరన్న, హనుమంతు, మాల పెద్దయ్య, చంద్ర గౌడ్, మధుసూదన్, సెక్రటరీగా దరగయ్య, మాదిగ నాగరాజు, గొల్ల ఈశ్వరప్ప, బోయ పెద్ద కేశన్న, తెలుగు యువత జెసిబి చంద్ర, బీసీ సెల్ వాల్మీకి రవి, తెలుగు రైతు మాల వెంకటేష్‌ను ఎన్నుకున్నారు.

పంట నమోదు తప్పనిసరి : ఎడిఎ

చిప్పగిరి : ప్రతి రైతూ సాగు చేసిన పంటలను ఈ-క్రాప్ అనే యాప్‌లో నమోదు చేసుకోవాలని, నమోదు చేసుకున్న వారికే ప్రభుత్వం అందించే ప్రయోజనాలు అందుతాయని ఎడిఎ సునీత, ఎఒ ఆనంద్ తెలిపారు. గురువారం చిప్పగిరి వ్యవసాయ కార్యాలయంలో ఎఒ ఆనంద్ ఆధ్వర్యంలో ఆర్‌బికె అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రతి గ్రామంలోనూ రైతులకు అవగాహన కల్పించి రబీ పంటలయిన శనగ, పొద్దు తిరుగుడు, జొన్నను ఈ-క్రాప్ బుకింగ్ చేయించాలన్నారు. పిఎం కిసాన్, ఈకేవైసీ చేయించుకుని రైతులకు సమాచారం ఇచ్చి చేయించాలని ఆర్‌బికె అసిస్టెంట్లకు సూచించారు. అనంతరం చిప్పగిరి రైతు పొలంలో శనగ, మిరప పంటలకు తెగులు నివారణకు అనేక సూచనలు చేశారు.



చిప్పగిరిలో శనగ పంటను నమోదు చేస్తున్న ఎడిఎ సునీత

నిర్మాణ పనులను వేగవంతం చేయండి

దేవనకొండ : నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఎంపిడిఒ గౌరీదేవి ఆదేశించారు. గురువారం మండలంలోని పల్లె దొడ్డి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ప్రైమరీ హెల్త్ సెంటర్, రైతు భరోసా, చెత్త సేకరణ షెడ్డులను ఎంపిడిఒ గౌరీదేవి, ఇఒఆర్‌డి సూర్యనారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు సంబంధిత కాంట్రాక్టర్ సర్పంచి రంగస్వామితో మాట్లాడారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సూచించారు. అనంతరం గ్రామ సచివాలయాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. సచివాలయ ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉండి బాధ్యతతో పని చేయాలన్నారు. వైసిపి నాయకులు చంద్రన్న పాల్గొన్నారు.





కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ప్రదీప్ రెడ్డి

రాగప్ప కుటుంబానికి అండగా ఉంటాం

- వైసిపి యువ నాయకులు ప్రదీప్ రెడ్డి

ప్రజాశక్తి - కౌతాళం

రాగప్ప (రాఘవేంద్ర గౌడ్) కుటుంబానికి అండగా ఉంటామని వైసిపి రాష్ట్ర యువ నాయకులు వై.ప్రదీప్ రెడ్డి తెలిపారు. గురువారం ఆయన రాగప్ప కుటుంబానికి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాగప్ప ప్రమాదంలో మృతి చెందడం చాలా బాధాకరమని తెలిపారు. ప్రభుత్వపరంగా సహాయ, సహకారాలను అందిస్తామన్నారు. దేశాయి ప్రహ్లాదాచారి, సుబ్బరాజు, రాఘవేంద్ర రెడ్డి, వైస్ ఎంపిపి బుజ్జి స్వామి, సర్పంచి పాల్ దినకరన్, మాజీ సర్పంచి అవతారం, వడ్డే రాముడు, శివకుమార్ గౌడ్, రామ్మూర్తి గౌడ్ పాల్గొన్నారు.

జాబ్ మేళాకు విశేష స్పందన

ప్రజాశక్తి - ఆదోని

రిలయన్స్ ఫౌండేషన్, ఆర్డిప్ స్వచ్ఛంద సంస్థలు సంయుక్తంగా నిర్వహించిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించిందని ఆర్డిప్ సంస్థ డైరెక్టర్ కట్టా స్వామిదాస్, నిర్వాహకులు కట్టా భాస్కర్ ప్రతాప్ తెలిపారు. గురువారం పట్టణంలోని ఆర్డిప్ కార్యాలయంలో జరిగిన జాబ్ మేళానుద్దేశించి ఆయన మాట్లాడారు. గ్రామీణ నిరుద్యోగ యువత జియో లైఫ్ పేటిఎం, ఐసిఐసిఐ బ్యాంకు, సైనెడర్ ఎలక్ట్రికల్, అమర్ రాజా బ్యాటరీస్, నవభారత్ ఫర్టిలైజర్, ఎల్ఐసి 160 మంది ఉద్యోగావకాశాలు పొందారని తెలిపారు. సరైన నైపుణ్యాలు లేక ఉద్యోగాల్లో రాణించలేక పోతున్నారన్నారు. ఆర్డిప్ సంస్థ ఆధ్వర్యంలో భవిష్యత్తులో మరిన్ని నైపుణ్యాభివృద్ధి శిక్షణలు, జాబ్ మేళాలు నిర్వహిస్తామన్నారు. అనంతరం రిలయన్స్ ఫౌండేషన్ డిపిఎం సురేంద్ర నాథ్ మాట్లాడారు. జిల్లాలో 250 గ్రామాల్లో సంస్థ సేవలు అందిస్తూ వాతావరణ మార్పులకు అనుగుణంగా పంచాయతీలు, వ్యవసాయం, ఉపాధి అవకాశాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. డిపిఒలు కుమార స్వామి రెడ్డి, రేఖ రెడ్డి, ప్రోగ్రామ్ ఫెసిలిటేటర్లు భీమేష్, తులసి రాముడు, కరుణప్ప, కార్యకర్తలు హుస్సేని, నాగరాజు, కవితమ్మ, రాధారాణి, శివమ్మ, రమేష్, సవారయ్య పాల్గొన్నారు.

రాజగోపురం నిర్మాణానికి విరాళం

ప్రజాశక్తి - కౌతాళం

శ్రీనరసింహ ఉరుకుంద ఈరన్న స్వామి రాజగోపురం నిర్మాణానికి రూ.లక్ష విరాళం ఇచ్చినట్లు ఉమేష్ స్వామి తెలిపారు. గురువారం గుడికల్లు గ్రామానికి చెందిన ఉల్లిగయ్య గారి నారాయణ రూ.1,01,116 అందజేశారన్నారు. దాతల పేరిట దేవాలయంలో పూజలు నిర్వహించినట్లు తెలిపారు. పుణ్యక్షేత్రంలో అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, భక్తులు విరాళాలు అందించి పాలుపంచుకోవాలని కోరారు.



ట్రాఫిక్ సమస్యను అధిగమించాలి

- ట్రాఫిక్ నియంత్రణపై పీఠాధిపతులతో డీఎస్పీ వినోద్ కుమార్ చర్చలు

ప్రజాశక్తి - మంత్రాలయం

మంత్రాలయంలో ట్రాఫిక్ సమస్యను అధిగమించేందుకు చర్యలు తీసుకోవాలని డీఎస్పీ వినోద్‌కుమార్ తెలిపారు. మంత్రాలయంలో భక్తుల రద్దీ పెరిగి ట్రాఫిక్ సమస్య తలెత్తుతుండడంతో శాశ్వత పరిష్కారం కోసం డీఎస్పీ వినోద్ కుమార్ పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులును కలుసుకుని చర్చించారు. గురువారం మంత్రాలయం చేరుకున్న ఆయన గ్రామ దేవత మంచాలమ్మను, రాఘవేంద్రుని మూల బృందావనాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ట్రాఫిక్ సమస్యను అధిగమించేందుకు రాఘవేంద్ర సర్కిల్‌లో ఉన్న ఆర్చి దగ్గరనే వాహనాలను ఆపేయాలని తెలిపారు. నాగలదిన్నె రోడ్డు వైపు మళ్లించి ఎంటిఆర్ సర్కిల్ చేరుకునే విధంగా ప్రణాళిక చేయాలని చెప్పారు. సంస్కృత విద్యాపీఠం ముందు ఉన్న విగ్రహాలను, ఫుట్‌పాత్‌ను, చిరు వ్యాపారులు చేసుకుంటున్న టీ బండ్లను తొలగించి భక్తుల సంచారానికి అవకాశం కల్పించాలని తెలిపారు. శ్రీసుజయీంద్ర నగర్ ప్రధాన రహదారిని కొంత విస్తరించి నాగలదిన్నె రోడ్డుకు కలపాలని చెప్పారు. భక్తుల వాహనాల పార్కింగ్ కోసం సంస్కృత విద్యాపీఠం వెనుక భాగంలో ఉన్న మైదానంలో కానీ, టిటిడి కల్యాణ మండపం సమావేశంలో కానీ అవకాశం ఇవ్వాలని తెలిపారు. పీఠాధిపతులు అందుకు అంగీకరించినట్లు తెలిసింది. సిఐ భాస్కర్, ఎస్ఐ వేణుగోపాల్ రాజు, శ్రీమఠం అసిస్టెంట్ మేనేజర్ ఐపి.నరసింహమూర్తి ఉన్నారు.



మంత్రాలయంలో ఉన్న డీఎస్పీ వినోద్‌కుమార్



అభినందిస్తున్న యాజమాన్యం, ఉపాధ్యాయులు

రాష్ట్రస్థాయి పోటీలకు 'శ్రీవైష్ణవి' విద్యార్థి

ప్రజాశక్తి - మంత్రాలయం

స్థానిక శ్రీవైష్ణవి ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థిని కె.అమృత రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థిని పాఠశాల యాజమాన్యంతో పాటు ఉపాధ్యాయులు అభినందించారు. గురువారం స్థానిక శ్రీవైష్ణవి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కరస్పాండెంట్ గంగాధర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు ఎస్.రాఘవేంద్ర, అశ్వినిలు అమృతకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ గంగాధర్ రెడ్డి మాట్లాడారు. ఈనెల 10న కర్నూలులో జరిగిన అండర్-16 బాలికల విభాగంలో జిల్లా స్థాయి క్రాస్ కంట్రీ మీట్‌లో 2000 మీటర్ల పరుగు పందెంలో జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచిందని తెలిపారు. ఈనెల 24న ఒంగోలు జిల్లా చీరాలలో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్ మీట్‌కు ఎంపికయినట్లు చెప్పారు. రాష్ట్రస్థాయిలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచాలని ఆకాంక్షించారు. పిఇటిలు మల్లికార్జున, రాజేష్, రామచంద్ర, వెంకటేష్ పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలు త్వరగా పూర్తి చేయండి

- హౌసింగ్ డిఇ ప్రసాద్

ప్రజాశక్తి - నందవరం

జగనన్న కాలనీలో నిర్మాణంలో ఉన్న ప్రతి ఇంటినీ త్వరగా పూర్తి చేయాలని హౌసింగ్ డిఇ ప్రసాద్, ఇన్‌ఛార్జీ ఎంపిడిఒ కృష్ణమూర్తి తెలిపారు. గురువారం గ్రామాల్లో జగనన్న కాలనీ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం ఎంపిడిఒ కార్యాలయంలో హౌసింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి అధికారి లబ్ధిదారులతో ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలన్నారు. లబ్ధిదారులు ముందుకు రాకపోతే థర్డ్ పార్టీ ద్వారా ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎంపిడిఒ రాణెమ్మ పాల్గొన్నారు.

మల్లెల గ్రూప్స్ ఆధ్వర్యంలో 'అందరి క్రిస్మస్'

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

మల్లెల గ్రూప్స్ అధినేత, ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ (ఎఐసిసి) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ మల్లెల ఆల్ఫ్రెడ్ రాజు ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని ఎస్ఎంటి కాలనీలో ఉన్న క్రిస్టియన్ రిఫార్మ్‌డ్ చర్చి (సిఆర్‌సి)లో 'అందరి క్రిస్మస్' వేడుకలు నిర్వహించారు. 200 మంది వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు, అనాథలకు దుస్తులు పంపిణీ చేశారు. అందరికీ భోజనాలు ఏర్పాటు చేసి పేదల మధ్య క్రిస్మస్ సంబరాలను జరుపుకున్నారు. పాస్టర్ రవితేజ వాక్యోపదేశం చేశారు. గాయని సిస్టర్ మల్లెల సునీల ఆల్ఫ్రెడ్ రాజు ఆలపించిన క్రైస్తవ ఆధ్యాత్మిక పాటలు ఆకట్టుకున్నాయి. దైవజనులు ఆనందరాజు, సిఆర్‌సి సంఘ పెద్దలు దేవప్రసాద్, సాల్మన్, నాయకులు కదిరికోట ఆదెన్న, జమాతే ఇస్లాం జిల్లా అధ్యక్షులు చాంద్ బాషా, ఎంపిజె రాష్ట్ర నాయకులు ఖాదర్ బాషా, డబ్ల్యుపిఐ జిల్లా నాయకులు హకీమ్, సిఆర్‌పిఎఫ్ జిల్లా కన్వీనర్ గువ్వల దొడ్డి లింగన్న, వికలాంగుల సంక్షేమ సంఘం నాయకులు బీసీ.నాగరాజు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎ.సురేష్, యుఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎస్.ఉదయ్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షులు భారతమ్మ, జై భీం ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు చిక్కం జానయ్య, జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి మత్తు సుమాల, గర్జి హనుమన్న, మల్లెల గ్రూప్స్ సభ్యులు మల్లెల సాల్మన్, ఉల్లిద్ర సామేలు, శంకర్, అజిత్, సతీష్, సామాజిక సేవకులు గిరి పాల్గొన్నారు.



దుస్తులు పంపిణీ చేస్తున్న మల్లెల ఆల్ఫ్రెడ్ రాజు

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి - చిప్పగిరి

చిప్పగిరి ఫాతిమా పాఠశాలలో గురువారం కరస్పాండెంట్ ఫ్లేవ్య, ప్రధానోపాధ్యాయులు సిస్టర్ అజిత ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఆదోని ఫాదర్ కోలా విజయరాజు, రామదుర్గం చర్చి సిబ్బంది హాజరయ్యారు. పాఠశాల విద్యార్థులు వివిధ దుస్తులతో క్రిస్మస్‌కు సంబంధించిన పాటలకు నృత్యాలు చేశారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు. సిస్టర్ రేష్మి, పునీత, చంద్రమౌళి, నాగరాజు, కరీం, జ్యోతి, అనిత. రేష్మ, మరియా, హుస్సేన్, నరేష్, రంగనాయకులు పాల్గొన్నారు.



సిస్టర్ అజిత చేతులమీదుగా ప్రశంసా పత్రం అందుకుంటున్న విద్యార్థిని సాయి దీక్షిత

విభజించి పాలించే విధానంతో వెనుకబాటుతనం

- అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర నాయకులు విమలక్క

ప్రజాశక్తి - ఆదోని



కార్యక్రమంలో మాట్లాడుతున్న శ్రీకాంత్ రెడ్డి


విభజించి పాలించే విధానం వల్లనే రాయలసీమ ప్రాంతం వెనుకబాటుతనానికి గురైందని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర నాయకులు విమలక్క అభిప్రాయపడ్డారు. రాయలసీమ కోఆర్డినేషన్ కమిటీ మూడో వార్షికోత్సవం సందర్భంగా ఆదోని పట్టణంలోని రిక్రియేషన్ క్లబ్ ఆవరణలో ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి రాజు అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రాయలసీమ వెనుకబాటుతనం గురించి చట్టసభల్లో వాణి వినిపించే వారే కరువయ్యారని తెలిపారు. ఆ భావన ఉన్న వారు చట్టసభల్లో ఉంటే ఈ ప్రాంత ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే అవకాశం ఉంటుందని చెప్పారు. కులం, మతం, ప్రాంతీయ తత్వం పేరుతో విభజించి పాలించే విధానం పాలకులు అవలంభించడం వల్ల ఈ ప్రాంతం పూర్తిస్థాయిలో వెనుకబడిందని తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం సమిష్టిగా పోరాడాలని కోరారు.

గణిత శాస్త్ర పితామహుడు రామానుజన్


- పరిమళ విద్యానికేతన్ ఎఒ ఈరన్న

ప్రజాశక్తి - మంత్రాలయం


గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ అని శ్రీపరిమళ విద్యానికేతన్ ఎఒ ఈరన్న తెలిపారు. గురువారం జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వ్యాసరచన, క్విజ్, డ్రాయింగ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, గణిత శాస్త్ర ఉపాధ్యాయులు నరసప్ప, పిఆర్‌ఒ మధుసూదన్ రావు, ఉపాధ్యాయులు నాగలక్ష్మి, హనుమేషాచార్ పాల్గొన్నారు. **ఆలూరు** గిరిజన గురుకుల పాఠశాల ఆవరణలో శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు తేజవతి బాయి, పావని బాయి, శ్రీదేవి, జి.సుజాత, కె.శిరీష మాట్లాడారు. రామానుజన్, బ్రహ్మ గుప్త, శకుంతలా దేవి లాంటి గణిత శాస్త్రవేత్తల జీవిత చరిత్రలు తెలుసుకొని గణితాన్ని బాగా నేర్చుకున్నామని తెలిపారు. అకాడమీలో 10వ తరగతి గణితం పరీక్షల్లో వంద శాతం సాధిస్తామని చెప్పారు. **నందవరం** మండలం నాగలదిన్నె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శివరాం శ్రీనివాస రామానుజన్ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. 'గణిత మేళా'లో విద్యార్థులు తయారు చేసిన దాదాపు 45 గణిత నమూనాలను ప్రదర్శించి పాఠశాలలోని విద్యార్థులందరికీ వివరించారు. ప్రదర్శనలను పరిశీలించిన న్యాయ నిర్ణేతలు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. నందవరం జడ్‌పిహెచ్ ప్రధానోపాధ్యాయులు అరుణ, శైలజ, బసవరాజు, రమేష్, సంజీవరాజు, ఉపాధ్యాయులు శోభారాణి, రమాదేవి, శ్రీనివాసులు, సుధాకర్, కృష్ణారెడ్డి, హినత్ నాయుడు, మహేష్, కులుసుమాబి, నాగభూషణ్ రెడ్డి, రవీందర్ లాల్, ప్రశాంతి, ప్రమీల, అనురాధ, రామలింగప్ప, సత్యన్న, దివ్యభారతి పాల్గొన్నారు. **ఎమ్మిగనూరు** పట్టణంలోని రావూస్ డిగ్రీ కళాశాల, దీక్షా జూనియర్ కళాశాలల్లో శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకొన్నారు. కళాశాల గణిత అధ్యాపకులు నూర్ బాషా, జానకమ్మను విద్యార్థులు శాలువా కప్పి, పూలమాలలతో సన్మానించారు. గణిత శాస్త్ర అధ్యాపకులు రంగన్న, అధ్యాపకులు పుల్లయ్య, వెంకటేశులు, రామకృష్ణ, నరసింహుడు, విజయరాజు, పవిత్ర, రాజేశ్వరి, దీక్షా జూనియర్ కళాశాల ఇన్‌ఛార్జీ మునిస్వామి, మాధవిదేవి పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని సిద్ధార్థ డిగ్రీ కళాశాలలో కరస్పాండెంట్ వేణుగోపాలాచారి, అధ్యాపక సిబ్బంది కలిసి శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలను వేసి నివాళులర్పించారు. **ఆదోని** పట్టణంలోని లేబర్ కాలనీ మున్సిపల్ హైస్కూల్‌లో శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు రమేష్ నాయుడు, మోహన్ మాట్లాడారు. మిల్టన్ గ్రామర్ హైస్కూల్‌లో కరస్పాండెంట్ రమేష్ బాబు, ప్రిన్సిపల్ ఆర్.మోహన్ మాట్లాడారు. ప్రతి విద్యార్థీ గణితాన్ని అర్థం చేసుకొని నేర్చుకోవాలన్నారు. క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. సిఇఒ వెంకటేశులు, విపి బి.నాగరాజు, ఐసి సుశీల, జయ సింహ, జ్యోతి, లలిత, గౌతమి, రాధిక పాల్గొన్నారు. అలాగే ఎమిలి స్కూల్‌లో ప్రధానోపాధ్యాయులు మమత అధ్యక్షతన శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అతిథులుగా మండగిరి శేషి రెడ్డి, సివిల్ ఇంజినీర్ రమేష్ పాల్గొని కేక్ కట్ చేశారు. కరస్పాండెంట్ ఆర్.కొర్నెలి అతిథులను శాలువాతో సన్మానించారు. **కోసిగి (రూరల్)** మండలంలోని పల్లెపాడు ప్రాథమిక పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయులు వీరేష్ అధ్యక్షతన శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయులు భాస్కర్, శేఖర్, మీనాక్షి, లావణ్య, హసీన, శ్రీనివాసులు పాల్గొన్నారు.




మంత్రాలయంలో పెన్నులు అందజేస్తున్న ఈరన్న



ఆలూరులో...



నందవరంలో మాట్లాడుతున్న ప్రధానోధ్యాయులు



ఎమ్మినూరులో...



ఎమ్మిగనూరు సిద్ధార్థ డిగ్రీ కళాశాలలో



ఆదోని మిల్టన్ పాఠశాలలో...



ఆదోని ఎమిలి స్కూల్‌లో...



కోసిగిలో...



సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి

సిఎంకు ఘనంగా స్వాగతం పలికిన నేతలు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి ఓర్వకల్ విమానాశ్రయంలో పలువురు ప్రజాప్రతినిధులు అధికారులు గురువారం స్వాగతం పలికారు. టిటిడి ఇఒ ధర్మారెడ్డి కుమారుడి మతికి సంతాపం తెలిపేందుకు జూపాడుబంగ్లాకు వచ్చిన సీఎంకు జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు ఎస్‌పి సిద్ధార్థ కౌశల్, కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం ఎమ్మెల్యేలు కాటసాని రాంభూపాల్ రెడ్డి, శ్రీదేవి, హాఫీజ్‌ఖాన్, సుధాకర్, ఎర్రకోట చెన్నకేశవరెడ్డి, వైసిపి జిల్లా అధ్యక్షులు , మేయర్ బివై రామయ్యలు స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక హెలికాప్టర్‌లో సిఎం నంద్యాల జిల్లాలోని జూపాడుబంగ్లా మండలంలోని పారుమంచాలకు బయలుదేరి వెళ్లారు. తిరిగి సాయంత్రం 4:30 గంటలకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఓర్వకల్లు విమానాశ్రయం నుండి విజయవాడకు బయలుదేరి వెళ్లారు.



ముఖ్యమంత్రితో మంత్రి గుమ్మనూరు జయరాం,



ముఖ్యమంత్రితో ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్



ముఖ్యమంత్రితో ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి



ముఖ్యమంత్రితో కాటసాని రాంభూపాల్‌రెడ్డి



ముఖ్యమంత్రితో మేయర్ బివై.రామయ్య,



ముఖ్యమంత్రితో ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్



ముఖ్యమంత్రితో కలెక్టర్ పి.కోటేశ్వరరావు,



ముఖ్యమంత్రితో ఎస్‌పి సిద్ధార్ కౌశల్, డిఐజి సెంథిల్‌కుమార్

ప్రజాసమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే శ్రీదేవి

తుగ్గలి -ప్రజాశక్తి

ప్రజా సమస్యల పరిష్కారమే గడపగడపమనప్రభుత్వ లక్ష్యమని పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవి అన్నారు. గురువారం మండలం పరిధిలోని శభాష్ పురం గ్రామంలో గడపగడప మన ప్రభుత్వ కార్యక్రమం మాజీ సర్పంచి వైసిపి నాయకులు హనుమంతు, రవికుమార్, జయరాముడు, రాఘవ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయా లేదా అని తెలుసుకుంటున్నామన్నారు. గ్రామాలలో ఉన్న సమస్యలను తెలుసుకుని వెంటనే ఆ సమస్యను పరిష్కరిస్తున్నామన్నారు. సర్పంచి పుష్పావతి, ఎంపిటిసి రామాంజనమ్మ, సర్పంచి గౌరవ సలహాదారు గుటిపల్లి రవికుమార్, వైసిపి నాయకులు రాఘవరెడ్డి, జయరాముడు, గోపాల్, సురేంద్ర, జడ్పిటిసి పులికొండ నాయక్, సొసైటీ చైర్మన్ అట్లా గోపాల్ రెడ్డి , వైస్ ఎంపిపిలు మల్లికార్జునరెడ్డి, ఎర్ర నాగప్ప, వర్క్ బోర్డు డైరెక్టర్ టిఎండి హుస్సేని, మండల కోఆప్షన్ సభ్యులు చాంద్‌బాషా, మోహన్‌రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి వివిధ గ్రామాలకు చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



భౌతిక కాయంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళ్లు అర్పిస్తున్న ఎమ్మెల్యే హాఫీజఖాన్

ధర్మారెడ్డి కుమారుడి భౌతిక కాయానికి హాఫీజ్‌ఖాన్ నివాళి

ప్రజాశక్తి- కర్నూలు క్రైమ్

జూపాడుబంగ్లా మండలం పారమంచాల గ్రామానికి చెందిన టిటిడి ఇఒ ధర్మారెడ్డి కుమారుడి ఆకస్మాత్తుగా అనారోగ్యంతో చెన్నైలో చికత్స పొందుతూ మృతిచెందాడు. ఆయన భౌతిక కాయాన్ని గురువారం కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్ సందర్శించి నివాళ్లు అర్పించారు. స్వగ్రామమరారుమంచాల అంత్యక్రియలకు హాఫీజ్‌ఖాన్ హాజరయ్యారు. శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థ్ రెడ్డి, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్నను దీవించండి : ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

బిర్లాగడ్డ 25వ వార్డ్ 63వ సచివాలయం పరిధిలో గురువారం కర్నూలు ఎమ్మెల్యే ఎం.ఏ.హాఫీజ్‌ఖాన్ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించి జగనన్న ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. వచ్చే ఎన్నికల్లో సిఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలు దీవించాలని కోరారు. ప్రతి ఇంటి వద్దకు స్వయంగా వెళ్ళి మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ద్వారా ప్రతి కుటుంబానికి అందిస్తున్న సంక్షేమ పథకాలు వచ్చాయా? లేదా? అని అగిడి తెలుకున్నారు. వారికి సంక్షేమ పథకాల ద్వారా వారు పొందిన లబ్ధిని ప్రజలకు వివరించారు. గ్రామంలోని ప్రజలకు ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. జగన్ పాలన అభివృద్ధి పరిపాలనలో ఎలాంటి లోటు లేకుండా ఉన్నామని గ్రామ ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.ఈ సందర్భంగా శాసనసభ్యులు యం.ఎ హాఫిజ్ ఖాన్ గారు మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వమని అన్నారు. ప్రతి పక్ష పార్టీల వారి లాగా జన్మభూమి కమిటీ లను పెట్టి వారికీ అనుకూలమైన వారికి మాత్రమే ముఖాలను చూసి ఫించన్, ఇతర ప్రభుత్వ నుండి వచ్చే లబ్దిని ఇచ్చే పద్ధతులు ఇప్పుడు లేవన్నారు. జన్మభూమి కమిటీల పేరుతో అన్యాయంగా ప్రజల సొమ్మును టిడిపి నాయ కులకు దోచిపెట్టారని ఆరోపించారు.గతంలో ప్రజా ప్రతినిధులు ఎన్నికల ముందు ఓట్ల కోసం ఇళ్ళ ముందుకు వచ్చేవారని, ఇప్పుడు ప్రజల సమస్యలు తెలుసుకోవటం కోసం ప్రజాప్రతినిధులు ప్రతి గడపకు వెలుతున్నామని తెలిపారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ముఖ్య ఉద్దేశం కూడా ప్రజలకు సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా? లేదా? అని తెలుకోడమేమని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ప్రజలు ఆర్థికంగా అభివద్ధి చెందుతుంటే, ప్రజలకు మంచి జరుగుతుంటే చూసి ఓర్వలేక ప్రతిపక్ష నేతలు ప్రభుత్వం పై బురద చల్లే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. మీ ప్రభుత్వంలో మీరు అందించిన సంక్షేమ పథకాలు ఏంటో చెప్పమని అడిగితే ఆ ప్రశ్న కు సమాధానం లేదని అన్నారు. ఈ సచివాలయం పరిధిలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చినప్పటి నుండి ప్రతీ గ్రామానికి రూ. కోట్లు ప్రజల అభ్యున్నతికి, అభివృద్ధికి ఖర్చు చేసారని తెలిపారు. ఎమ్మెల్యే దృష్టికి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖా అధికారులను ఆదేశించారు. వైసిపి నగర అధ్యక్షురాలు స్థానిక కార్పొరేటర్ సత్యనారాయణమ్మ , వార్డు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..



సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మండల స్థాయి కబడ్డీ పోటీలు

ప్రజాశక్తి-మద్దికెర

మద్దికెర ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఎస్ఎఫ్ఐ 53వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల పరిధిలో పాఠశాల స్థాయిలో విద్యార్థిని, విద్యార్థులకు కబ్బడి పోటీలు నిర్వహించారు.

చదువుతోపాటు ఆటలు కూడా అవసరమని, ఎస్ఎఫ్ఐ అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఉండడం చాలా సంతోషమని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కడవల రవికుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు వంశి, సహాయ కార్యదర్శి యశ్వంత్, మండల ఉపాధ్యక్షులు ఆకాష్, హరిలు పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా ఎంఇఒ రంగస్వామి, కెవిఆర్ జడ్‌పి హెచ్ఎస్ స్కూల్ హెచ్ఎం, పిఇటిలు, నరేంద్ర, బాలమ్మ, గోవిందు, ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు చంద్రహరి, రామంజి, ఆపద్బాంధవ సేవా సమితి సభ్యులు, సిఐటియు మండల కార్యదర్శి రాముడు, ఎఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి శ్రీకాంత్ లు పాల్గొన్నారు. బాయ్స్ మొదటి బహుమతిని ఎపి మోడల్ స్కూల్, రెండో బహుమతిని కెవిఆర్ బాయ్స్‌స్కూల్, మూడో బహుమతిని ఫ్రెండ్స్ విద్యానికేతన్, గర్ల్స్ మొదటి బహుమతిని ఫ్రెండ్స్ విధానికేతన్, రెండో బహుమతిని అగ్రహారం జడ్‌పి హెచ్ఎస్ స్కూల్, మూడో బహుమతిని ఎపి మోడల్ స్కూల్ గెలుపొందాయి. గెలుపొందిన టీములకు ఈనెల 30న ఎస్ఎఫ్ఐ 53 వ ఆవిర్భావ దినోత్సవం రోజున బహుమతులు అందజేస్తామని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు తెలిపారు.



మాట్లాడుతున్న ప్రేమ్‌కుమార్ , కాలింగ నరసింహ వర్మ, శ్రీనివాసులు

దళితుల పట్ల వైసిపి వైఖరి దుర్మార్గం

బిజెపి ఎస్‌సి మోర్చా రాష్ట్ర కార్యదర్శి ప్రేమ్ కుమార్

ప్రజాశక్తి -కర్నూలు అగ్రికల్చర్

రాష్ట్రంలో దళితుల ప్రజల పట్ల గత మూడున్నరేళ్లలో వైసిపి ప్రభుత్వం అవలంపిస్తున్న వైఖరిని నిరసిస్తూ బిజెపి ఎస్‌సి మోర్చఆధ్వర్యంలో ఈనెల 26,28 తేదీల్లో గుంటూరు నగరంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట 48 గంటల నిరసన దీక్షలు చేస్తున్నామని బిజెపి ఎస్‌సి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమ్‌కుమార్ , కర్నూలు జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి, జిల్లా ఎస్‌సి మోర్చా ఇంచార్జి కాలింగి నరసింహవర్మ , ఎస్‌సి మోర్చా జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం కర్నూలు జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలోవారు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్‌సిలకు చెందాల్సిన 36 సంక్షేమ పథకాలకు కేటాయించిన బడ్జెట్‌ను దారి మళ్లిస్తున్నారన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో ఎస్‌సి వర్గాల ప్రజలలో 10 లక్షల మంది యువత నిరుద్యోగులయ్యారన్నారు. రాష్ట్రంలో బ్యాక్ లాగ్ పోస్టులు నియమకాన్ని ఈ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో విస్మరించిందన్నారు. కేంద్ర ప్రభుత్వం అందించే సబ్సిడీ రుణాలను పూర్తిగా నిలిపివేసిందన్నారు. దళితులకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టామని, ఈ రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడమే కాకుండా పేపర్లలో అడ్వర్‌టైజ్‌మెంట్ ఇచ్చుకొని దళిత ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. నిరసన దీక్షలకు బిజెపి అధ్యక్షులు సోమ వీర్రాజు , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , ఎస్సీ మోర్చా ఇన్చార్జి అయినా బిట్రశివనారాయణ , ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గుడిసె దేవానంద్ , రాష్ట్ర నాయకులు పాల్గొని దిశా నిర్దేశం చేస్తారన్నారు. విలేకరుల సమావేశంలో మహిళా మోర్చా నాయకురాలు మాలతి , న్యూ మోర్చా బిజెపి నాయకులు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

రాష్ట్రంలో రాక్షస పాలన : టిడిపి

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్



రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం రాక్షస పాలన కొనసాగిస్తుందని రాబోయే ఎన్నికలలో ఆ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపుదామని పాణ్యం టిడిపి ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి కోరారు. గురువారం కల్లూరు అర్బన్ 37 వ వార్డ్ ఉల్చాల రోడ్డు పచ్చబిల్డింగ్ల ఏరియాలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. కాలనీలో పర్యటించి ఇంటింటికీ తిరిగి వైసిపి ప్రభుత్వ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వివరించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల పార్లమెంట్ మహిళ అధ్యక్షురాలు కె. పార్వతమ్మ, 37వ వార్డు ఇంచార్జి కృష్ణవేనమ్మ, బిసిసెల్ రాష్ట్ర కార్యదర్శి కాసాని మహేష్‌గౌడ్, వార్డ్ నాయకులు శివ తేజ, కోట్ల తిమ్మరెడ్డి, ఖాదర్,అర్బన్ నాయకులు ధనుంజయ టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీల అభ్యున్నతి వైసిపి లక్ష్యం

ఎస్‌టి 5వ సవరణ బిల్లుకు వైసిపి సంపూర్ణ మద్దతు : ఎంపీ సంజీవ్ కుమార్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్



ఎస్టీల అభ్యున్నతి వైసిపి లక్ష్యమని కర్నూలు ఎంపీ డాక్టర్ సింగారి సంజీవ్ కుమార్ అన్నారు. రాజ్యాంగం (షెడ్యూల్డ్ ట్రైబ్స్) ఆర్డర్ (ఐదవ) సవరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టారు. ఈ బిల్లును ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.... షెడ్యూల్డ్ ట్రైబ్ కులాల పేర్లలో దొర్లిన కేవలం ఒక ఇంగ్లీషు అక్షరాన్ని సవరించడానికి, ఏకంగా చట్టాన్ని సవరించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. కులాల పేర్లను స్థానిక భాషల్లోనే ప్రచురించాలని పేర్కొన్నారు. సామాజిక న్యాయాన్ని వైసిపి సంపూర్ణంగా బలపరుస్తుందని, దాన్ని ప్రాథమిక సూత్రంగా భావిస్తుందన్నారు. సామాజిక న్యాయానికి తమ ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యతను ఇస్తుందన్నారు. కుల ధ్రువీకరణ పత్రాల కొరకు కొంతమంది విద్యార్థులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే ప్రయాసను ఈ బిల్లు తొలగిస్తుందని అన్నారు. కులాల వారీగా లెక్కలు బయటికి తీయాలని బలహీనవర్గాలకు న్యాయం చేయాలని ఆయన కోరారు. "మేమెంతో మాకంత" అన్న సహజ సూత్రాన్ని అమలయ్యేలా చూడాలని కోరారు. దేశంలో షెడ్యూల్డ్ ట్రైబల్ అక్షరాస్య శాతానికి దేశ సగటుకు అంతరం పెద్ద ఎత్తున ఉందన్నారు. ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా మాత్రమే కాకుండా ఉద్యోగ, విద్య, వైద్య, ఆరోగ్య విషయాల్లో చాలా వెనుకబడి ఉన్నారన్నారు. వారి అభ్యున్నతికి ప్రభుత్వం మరింత చొరవ చూపాల్సి ఉందన్నారు. ఏలాంటి సెక్యూరిటీలు లేకుండానే రుణాల అందించాలని ప్రభుత్వ నిబంధనలు ఉన్నా అది ఏమాత్రం అమలుకు నోచుకోవడం లేదన్నారు. ప్రైవేట్ సెక్టార్ లోను రిజర్వేషన్ల అమలుకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.

రాష్ట్రంలో ఇదివరకే 17 మెడికల్ కళాశాలలు ఉన్నాయని, నాణ్యమైన వైద్య విద్యను అందించడానికి వాటి సంఖ్యను 29 పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ట్రైబల్ విద్యార్థుల ఉన్నత విద్య అభివద్ధి కోసం జాతీయ ట్రైబల్ యూనివర్సిటీ ని విభజన చట్టంలోని ఒప్పందం ప్రకారం ఏర్పాటుచేసి అన్ని విధాలుగా అభివద్ధి చేయాల్సి ఉందన్నారు. కళ్ళు మూసుకుని "సబ్కా సాత్ సబ్కా వికాస్" నినాదాలను వల్లెవేస్తే సరిపోదని ప్రకృతి వనరులు, ప్రభుత్వ వనరులు అందరికీ సమానంగా పంపిణీ చేయాలన్నారు. అప్పుడే నిజమైన సామాజిక న్యాయం సిద్ధిస్తుందని అన్నారు.

ఉన్నత ప్రమాణాలు పాటిస్తేనే ఉత్తమ ర్యాంకులు

ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కళాశాలలో ఉన్నత ప్రమాణాలు పాటిస్తేనే ఉత్తమ ర్యాంకులు లభిస్తాయని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ కె.రామ్మోహన్ రావు పేర్కొన్నారు. గురువారం సాయంత్రం రాయలసీమ యూనివర్సిటీలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ నూతన విద్యా విధానం అమల్లో భాగంగా అన్ని కళాశాలలో మౌలిక వసతులు కల్పించాలన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన అందించేందుకుగాను చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతి కళాశాల తప్పనిసరిగా న్యాక్ దరఖాస్తు చేసుకోవాలని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. న్యాక్ అక్రిడేషన్ పొందేందుకు విధివిధానాలపైన వివరించారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ, క్లస్టర్ , ఉర్దూ వర్సిటీల వైస్ ఛాన్సర్లు ఆనందరావు, సాయి గోపాల్, పజులుర్ రహమాన్, వర్సిటీ రెక్టార్ సంజీవరావు, రిజిస్ట్రార్ మధుసూదన్ వర్మ ఆయా డిగ్రీ కళాశాలల ప్రిన్సిపల్స్ , అధ్యాపకులు పాల్గొన్నారు.


ప్రజా సేవకు పునరంకితం

క్రిస్మస్ క్యాండిల్ లైటింగ్ సర్వీస్‌లో కోట్ల, టిజి.భరత్

ప్రజాశక్తి -కర్నూలు హాస్పిటల్

కర్నూలు ప్రజలు బాగుండాలని బేత్లెహేము వెళ్లినప్పుడు ప్రార్థించినట్లు కర్నూలు నియోజకవర్గ టిడిపి ఇంచార్జి టి.జి భరత్ చెప్పారు. నగరంలోని ప్రకాష్ నగర్లో వివి యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ క్యాండిల్ లైటింగ్ సర్వీస్ కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డితో కలిసి భరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి క్రిస్మస్ సంబరాలు నిర్వహించారు. క్యాండిల్ లైటింగ్ చేశారు. టిజి భరత్ మాట్లాడుతూ సేవ చేయడంతో ఎంతో పుణ్యం లభిస్తుందని, ప్రజాసేవకు క్రిస్మస్ స్ఫూర్తితో పునరంకిత మవుతున్నామని తెలిపారు. అందుకే తమ కుటుంబం కర్నూలు ప్రజలకు సేవ చేస్తూనే ఉందన్నారు. ప్రజలకు ఏ ఇబ్బందులు వచ్చినా అవసరమైన సహాయం ఎప్పుడూ చేస్తూ ఉన్నామన్నారు. కర్నూలుకు సేవ చేసేందుకు తాను రాజకీయాల్లోకి వచ్చానన్నారు. ప్రభుత్వంలో ఉంటే పెద్ద పెద్ద కార్యక్రమాలు చేసేందుకు మరింత అవకాశం ఉంటుందని తెలిపారు. కులం, మతం చూడకుండా మంచి చేసేదెవరన్నది ప్రజలు ఆలోచించాలన్నారు. కోట్ల మాట్లాడుతూ ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు వచ్చినా కోట్ల, టిజి కుటుంబాలు అండగా ఉంటాయని చెప్పారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని టిజి భరత్ ప్రారంభించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న చిన్నారులకు టిజి భరత్ నగదు ప్రోత్సాహక బహుమతులు అందించారు. నిర్వాహకులు భాస్కర్, వివి యూత్ నేతలు గున్నామార్క్, మన్సూర్ ఆలీఖాన్, విక్రమ్ సింగ్, రవి, పాస్టర్లు, 48, 49 వార్డుల ప్రజలు పాల్గొన్నారు.





రికార్డులను పరిశీలిస్తున్న సిహెచ్ వెంకట శ్రీనివాసరావు

పట్టణ నిరాశ్రయుల వసతి గృహాల తనిఖీ

ప్రజాశక్తి- కర్నూలు లీగల్

జాతీయ , రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశాలతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు , జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్. శ్రీనివాసరావు ఆదేశాలతో జిల్లాన్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సిహెచ్.వెంకటనాగ శ్రీనివాసరావు గురువారం కర్నూలు నగరం అశోక్ నగర్ లోని పట్టణ నిరాశ్రయుల వసతి గహము,అమ్మ వద్ధాశ్రమం, మద్దూర్ నగరు , జిల్లా బాలల సంరక్షణ విభాగాల కార్యాలయాలకు సంబంధించిన రిజిస్టర్లను లను పరిశీలించారు. అక్కడ ఉన్న ప్రజలకు, మహిళలకు, వృద్ధులకు అవగాహన సదస్సులను నిర్వహించారు. ఈసదస్సులో కార్యదర్శి సిహెచ్.వెంకట నాగశ్రీనివాసరావు మహిళలకు, వృద్ధులకు అందుబాటులో ఉన్న పథకాలు గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజరు, పట్టణ నిరాశ్రయుల వసతిగృహం అశోక్‌నగర్, మహిళలు, వృద్ధులు, చైల్డ్ వెల్ఫేర్ సిబ్బంది పాల్గొన్నారు.



మినిస్ట్రి ఆఫ్ రోడ్స్ ట్రాన్స్‌పోర్టు సెక్రెటరీకి వినతిపత్రం ఇస్తున్న ఎంపీ సంజీవ్‌కుమార్

రైల్వే బ్రిడ్జిని పునరుద్ధరించండి : ఎంపి సంజీవ్ కుమార్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

కర్నూలు జిల్లా ఆదోనిలోని శిథిలావస్థకు చేరుకున్న రైల్వే బ్రిడ్జిని పునరుద్ధరించాలని కర్నూలు ఎంపి డాక్టర్ సింగారి సంజీవ్ కుమార్ అన్నారు. ఢిల్లీలో మినిస్ట్రీ ఆఫ్ రోడ్స్ ట్రాన్స్‌ఫోర్టు హైవే సెక్రెటరీ అలేఖ్య ఉపాధ్యాయను ఆయన కలసి సమస్యలను వివరించారు. కర్నూలు జిల్లా ఆదోని లోని రైల్వే బ్రిడ్జి శిథిలా వ్యస్థలో ఉందని, దాని తక్షణం ప్రజారవాణా రీత్యా పునరుద్దించాలని ఎంపి కోరారు. ఆమె స్పందిస్తూ త్వరలోనే పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఎంపితో పాటు ఆదోని ఎమ్మెల్యే ప్రతినిధిగా డి.నరసింహమూర్తి పాల్గొన్నారు.

పేదలకు, వృద్ధులకు ఆహారం పంపిణీ

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి జన్మది నోత్సవాన్ని పుష్కరించుకొని వైసిసి రాష్ట్ర మహిళా కార్యదర్శి వైఎస్ఆర్ 24 ఫౌండేషన్ రాయలసీమ ఇన్‌ఛార్జి సఫియా ఖాతున్ నగరంలోని నిరాశ్రయులకు వృద్ధులకు పేదలకు ఆహార పొట్లాలను పంపిణీ చేశారు.



ఆహారం పంపిణీ చేస్తున్న సఫియా ఖాతున్





మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

చంద్రమౌళికి సీఎం నివాళి

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి /జూపాడుబంగ్లా

తిరుమల తిరుపతి దేవస్థానాల (టీటీడీ) ఈవో ఎ.వి.ధర్మారెడ్డి కుమారుడు చంద్రమౌళిరెడ్డి అలియాస్ శివ (28) చిత్రపటానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నివాళులర్పించారు. గురువారం మధ్యాహ్నం గన్నవరం విమానాశ్రయం నుంచి ఓర్వకల్లు విమానాశ్రయానికి చేరుకుని అక్కడి నుండి హెలికాప్టర్ ద్వారా జూపాడుబంగ్లా మండలం పారుమంచాలకు సీఎం చేరుకున్నారు. ధర్మారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఓదార్చి ధైర్యం చెప్పారు. ధర్మారెడ్డి, ఆయన సతీమణి, కుటుంబ సభ్యులతో ప్రత్యేకంగా మాట్లాడారు. అనంతరం హెలికాప్టర్ ద్వారా ఓర్వకల్లు విమానాశ్రయానికి చేరుకుని అక్కడి నుండి విమానం ద్వారా రేణిగుంట విమానాశ్రయానికి తిరిగివెళ్ళారు. ముఖ్యమంత్రితో పాటుతో రాష్ట్ర కార్మికశాఖ మంత్రి గుమ్మనూరు జయరాం, జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సామూన్, నంద్యాల ఎంపీ పోచ బ్రహ్మానంద రెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, ఎమ్మెల్యేలు కాటసాని రామిరెడ్డి, కాటసాని రాంభూపాల్ రెడ్డి, హఫీజ్ ఖాన్, తోగూర్ ఆర్థర్, ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి, కాపు రామచంద్రారెడ్డి, టిటిడి చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి, శాప్ ఛైర్మెన్ బైరెడ్డి సిద్దార్థ రెడ్డి, రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ టి విజయ్ కుమార్ రెడ్డి, సీఎమ్ అడిషనల్ సెక్రటరీ ధనుంజయ రెడ్డి, జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ఉన్నారు.

అశ్రునయాల మధ్య చంద్రమౌళి అంత్యక్రియలు

టీటీడీ ఈవో ఎ.వి.ధర్మారెడ్డి కుమారుడు చంద్రమౌళిరెడ్డి అలియాస్ శివ (28) అంత్యక్రియలు అశ్రునయాల మధ్య గురువారం ఉదయం ముగిశాయి. చంద్రమౌళి మతదేహాన్ని పారుమంచాలకు ప్రత్యేక అంబులెన్స్‌లో బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు చెన్నై నుంచి తరలించారు. గురువారం ఉదయం ధర్మారెడ్డి స్వగహం వద్ద



చంద్ర మౌళి చిత్ర పటానికి నివాళ్లు అర్పిస్తున్న సీఎం

చంద్రమౌళి పార్థివ దేహానికి వైసిపి సీనియర్ నాయకులు, టిటిడి చైర్మన్ వై వి సుబ్బారెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే ఆర్థర్, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్, కర్నూలు మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి, నందికొట్కూరు సమన్వయకర్త, శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి, టీడీపీ నేత గౌరు వెంకట్‌రెడ్డి, బీజేపీ నేత బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి నివాళులు అర్పించారు. అనంతరం ప్రత్యేక వాహనంలో ధర్మారెడ్డి పొలానికి తీసుకెళ్లి అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మారెడ్డి కుటుంబ సభ్యులను పలువురు ఓదార్చి ధైర్యం చెప్పారు.

మహిళ వినతి...స్పందించిన సీఎం

ధర్మారెడ్డి కుటుంబాన్ని పరామర్శించి తిరిగి వెళ్తున్న సమయంలో ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్‌ను కలిసిన పారుమంచాల గ్రామానికి చెందిన మహిళ జయమ్మ, తన కుమారుడు యోగి కిడ్నీ సమస్యతో బాధపడుతున్నాడని, డయాలసిస్ చేయించుకుంటూ ఇబ్బందులు పడుతున్నట్లు సీఎంకి తన కుమారుడి అనారోగ్య సమస్య వివరించింది. అంతేకాక కుమారుడికి అవసరమైన వైద్య సహాయం, పెన్షన్ మంజూరు చేయాలని ముఖ్యమంత్రిని అభ్యర్థించింది. వెంటనే స్పందించిన సీఎం నంద్యాల జిల్లా కలెక్టర్‌కు తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు.

సీఎం పర్యటన సాగిందిలా...

2:50 – ఓర్వకల్లు విమానాశ్రయానికి చేరుకున్నారు.
3:00 – హెలికాప్టర్ ద్వారా పారుమంచాలకు చేరుకున్నారు.
3.25 – ధర్మారెడ్డి ఇంటికి చేరుకున్నారు.
4.10 – హెలికాప్టర్ ద్వారా ఓర్వకల్లు విమానాశ్రయానికి వెళ్లారు.
4.25 – ఓర్వకల్లు విమానాశ్రయానికి చేరుకున్నారు.
4.30 – విమానంలో రేణిగుంటకు పయనం అయ్యారు.



చంద్ర మౌళి అంతిమ యాత్ర

ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి - బేతంచెర్ల

ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డును రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఏర్పాటు చేయాలని ఆలిండియా ట్రాన్స్పోర్ట్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు వైబి వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై ఎల్లయ్య డిమాండ్ చేశారు. ఆటో వర్కర్స్ యూనియన్ రెండవ మండల మహాసభ బేతంచెర్ల మండల కేంద్రంలోని పి సూర్యనారాయణ ప్రాంగణంలో ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు నూరుల్లా ఖాద్రి అలియాస్ గుంతకల్ బాష, మద్దిలేటి స్వామి అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రవాణా రంగంపై కొత్తకొత్త జీవోలను విడుదల చేస్తూ రవాణా రంగాన్ని, అందులో పని చేసే కార్మికుల జీవితాలను రోడ్డుపాలు చేస్తోందన్నారు. రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వం వత్తాసు పలకడం దారుణం అన్నారు. కార్మికుల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంవి యాక్ట్ సవరణ చట్టం ద్వారా ప్రైవేటు విదేశీ కంపెనీలు అయిన ఓలా, ఉబర్ వంటి సంస్థలకు అవకాశం కల్పించి ఆటో కార్మికుల పొట్టకొడుతున్నాయని అన్నారు. ప్రైవేటు కంపెనీలకే లాభాలను సమకూర్చి పెట్టే విధంగా ఆయిల్ ధరలు పెంచడంతో ఆటో, ట్రాలీ, టాటా ఏసీలు గూడ్స్ ఆటోలు మెయిన్టెనెన్సు విపరీతంగా ఇబ్బందికరంగా ఉందన్నారు. ఆటోలకు ఇన్సూరెన్స్ రేట్లు విపరీతంగా ధరలు పెంచడంతో ఆటోలకు కిరాయిలు లేక కిస్తీలు కట్టలేక వాహనాలను అమ్ముకోవాల్సి పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆర్టీవో అధికారులు ట్రాఫిక్ పోలీసుల వేధింపులు విపరీతంగా ఈ చలానాలు పేరుతో వేల రూపాయలు జరిమానాల విధించడం దారుణం అన్నారు. నిరుద్యోగులు ఆటోలు కొనుగోలుకు బ్యాంకు ద్వారా తక్కువ వడ్డీతో రుణాలు మంజూరు చేసి ఎస్సీ ఎస్టీ బీసీ కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ లోన్లను మంజూరు చేసి ప్రభుత్వం సహాయ సహకారాలు అందించాలన్నారు. ఆటో డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న ప్రతి డ్రైవర్ కి వాహన మిత్ర పథకం వర్తింపజేసి ఆదుకోవాలని అన్నారు. ఈనెల 27 28 తేదీలలో నంద్యాలలో జరుగు సిఐటియు జిల్లా మహాసభలను జయప్రదం చేయడానికి ప్రతి కార్మికుడు కదలి రావాలని వారు కార్మికులకు పిలుపునిచ్చారు. సమావేశంలో ఆటో కార్మికులు పుల్లయ్య, తిరుమలేశు, వెంకటసుబ్బయ్య, దినేష్, నాగేశ్వరరావు, బాబు, రామాంజనేయులు, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, మద్దిలేటి, కార్మికులు పాల్గొన్నారు.

బేస్‌బాల్‌లో బాలికలు భేష్

- జాతీయ స్థాయి జట్టుకు చాగలమర్రిలో ప్రత్యేక శిక్షణ - ప్రత్యేక తర్ఫీదు తీసుకుంటున్న 13 జిల్లాల క్రీడాకారిణులు

ప్రజాశక్తి - చాగలమర్రి

బేస్ బాల్ క్రీడ అంటేనే కళ్లు, మెదడుతో పాటు కాళ్లలో కూడా వేగం ఉండాలి. అలాంటి క్రీడలో బాలికలు అద్భుతంగా రాణిస్తున్నారు. రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయిలో అద్భుత ప్రతిభను కనబరుస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బేస్ బాల్ జూనియర్స్ బాలిక జట్టుకు చాగలమర్రి పట్టణంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానం వేదికగా మారింది. స్థానిక క్రీడా మైదానంలో బేస్ బాల్ జిల్లా కార్యదర్శి సుబ్బయ్య, ఉపాధ్యక్షులు మహబూబ్బాషా, పీడీ దాదాపీర్ల ఆధ్వర్యంలో జాతీయ జట్టు 16 మంది క్రీడాకారిణులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. రోజూ ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. ఈ నెల 26న కేరళ రాష్ట్రంలో జరిగే జాతీయస్థాయి పోటీల్లో ఆంధ్ర జట్టును విజేతలుగా నిలిపేందుకు అద్భుతంగా శిక్షణ పొందుతున్నారు.

ప్రత్యేక శిక్షణ : ఉదయం నుంచి సాయంత్రం వరకు స్థానిక క్రీడా మైదానంలో అనుభవజ్ఞులైన వ్యాయామ ఉపాధ్యాయులతో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. బేస్ బాల్ బాలికల జట్టులోని 16 మంది సభ్యులకు ఉదయాన్నే 5 గంటలకు లేపి 5 కిలోమీటర్ల పరుగు నిర్వహిస్తున్నారు. అనంతరం ప్రాక్టీస్ ప్రారంభిస్తున్నారు. ఉదయం 6 గంటల నుంచి 9 గంటల వరకు మైదానంలో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు.



బంతిని బాదుతున్న సాయిస్వరూపిణి

అంతర్జాతీయ స్థాయిలో రాణించాలన్నదే లక్ష్యం

- షహనాజ్,చాగలమర్రి



మాది చాగలమర్రి,తల్లిదండ్రులు ఉసేన్‌బాష, గౌసియా కూలీ చేస్తుంటారు. ఇంటర్ చదువుతున్నాను. ప్రస్తుతం శిక్షణ తీసుకుంటున్న జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివాను. పాఠశాల స్థాయిలో నాలుగు సార్లు రాష్ట్ర స్థాయిలో రాణించాను. అంతర్జాతీయ స్థాయిలో రాణించాలనే కసే నన్ను జాతీయ స్థాయికి ఎంపికయ్యేలా చేసింది. ప్రస్తుతం పది రోజుల శిక్షణలో రోజు 8 గంటల పాటు సాధన చేస్తున్నాను.

క్యాచ్ పట్టడంలో గుర్తింపు

- గీత,హాలహర్వి

మాది కర్నూలు జిల్లా హాలహర్వి మండలం నెత్రవట్టి.ప్రస్తుతం10వ తరగతి చదువుతున్నాను. బేస్‌బాల్ క్రీడలో క్యాచ్‌లు పట్టడంలో గుర్తింపు సాధించాను. ఇప్పటికి నాలుగు సార్లు రాష్ట్ర స్థాయికి ఎంపికై పలు ప్రశంసాపత్రాలను పొందాను. ప్రతి మ్యాచ్‌లో ఐదు క్యాచ్‌లకు పైగా పడుతూ అందరిని ఆకట్టుకున్నాను. చాలా వేగంగా వచ్చే బంతిని గమనించి ఒంటిచేత్తో పట్టడం అంత ఈజీ కాదు. అందుకే రోజూ శిక్షణా సమయంలో మిగిలిన 15 మంది సభ్యులతో బాల్స్ వేయించుకొని క్యాచులు పట్టుకోవడం సాధన చేస్తుంటాను. అంతర్జాతీయ క్రీడాకారిణిగా గుర్తింపు పొందడమే లక్ష్యం.



ప్రభుత్వ ఉద్యోగులకు 1వ తారీఖున జీతాలివ్వాలి

- కాంట్రాక్ట్ ఉద్యోగులను తక్షణమే క్రమబద్ధీకరించాలి

- సంక్రాంతి తర్వాత ఆందోళనకు కార్యాచరణ

- ఫిబ్రవరి 5న కర్నూలులో ఎపి అమరావతి జెఎసి 3వ రాష్ట్ర మహాసభలు

- ఎపి అమరావతి జెఎసి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి- నంద్యాల కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు ప్రతినెలా ఒకటో తారీఖున వేతనాలు వారి ఖాతాల్లో జమ చేయాలని ఎపి అమరావతి జెఎసి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నంద్యాల పట్టణంలోని వెజ్‌వరల్డ్ ఫంక్షన్‌హాల్లో ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్, ఎపి అమరావతి జెఎసి ఆధ్వర్యంలో ఫిబ్రవరి 5న కర్నూలులో జరగనున్న ఎపి అమరావతి జెఎసి మూడవ రాష్ట్ర మహాసభల సన్నాహక సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయిన బొప్పరాజు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ఉద్యోగుల పట్ల నిర్లక్ష్య ధోరణితో ఉందన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల జీతాలను చెల్లించడంలో తీవ్ర జాప్యం చేస్తుందన్నారు. ప్రతి నెల ఒకటిన ఉద్యోగ ఉపాధ్యాయ విశ్రాంత ఉద్యోగులకు జీతాలు చెల్లించాలని, లేని పక్షంలో కలిసి వచ్చే ఉద్యోగ సంఘాలతో సంక్రాంతి పండుగ తర్వాత కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఇప్పటివరకు జీతాలు ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. జూన్ 30 నాటికి ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి నేటికీవారిని బద్ధీకరించకపోవడం శోచనీయమన్నారు. ఇచ్చిన మాట ప్రకారం కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులను తక్షణమే క్రమబద్ధీకరించాలన్నారు. విఆర్ఎల డిఎను తక్షణమే ఇవ్వాలన్నారు. ఎన్నో దశాబ్దాలుగా వాళ్లకు ఇస్తున్న రూ.300 డిఎను మూడేళ్ల నుండి ఇవ్వకపోగా, ఇచ్చిన డిఎను వెనక్కి కట్టించుకుంటూ విఆర్ఎలను మానసిక క్షోభకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రేడు టు విఆర్ఒలకు వెంటనే ప్రొబిషన్ ప్రకటించాలన్నారు. సర్వేలు పరీక్షల పేరుతో వాయిదాలు వేయడం, ప్రొబిషన్ డిక్లరేషన్ ప్రకటించకపోవడం ద్వారా ప్రభుత్వం చెల్లించాల్సిన నూతన స్కేల్ జీతాన్ని కోల్పోతున్నారన్నారు. ఎంతో ఆర్భాటంగా నూతన కలెక్టర్ కార్యాలయాలను ప్రారంభించిందని, అయితే సరిపడా ఉద్యోగులను కేటాయించడంలో దృష్టి సారించడం లేదన్నారు. కేవలం కొత్త జిల్లాలకు అరకొర ఉద్యోగులతో విధులు నిర్వహిస్తున్నారని, తప్పనితంగా ఉద్యోగులపై తీవ్ర ఒత్తిడి పని భారం పెరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కొత్తకలెక్టరేట్లలో శాశ్వత ప్రతిపాదికన ఉద్యోగులను నియమించాలని, సరైన సిబ్బంది, మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నూతనంగా కలెక్టర్ కార్యాలయాల్లో కనీస సిబ్బంది లేకపోతే ఎలా పాలన సాగుతుందని ప్రశ్నించారు. ఫిబ్రవరి 5న న్యాయరాజధాని కర్నూలులో జరిగే ఎపి అమరావతి జెఎసి మూడవ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఉద్యోగులకు పిలుపునిచ్చారు. ఈ మహాసభల్లో ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొనడం ద్వారా ప్రభుత్వం నుండి రావల్సిన రాయితీలను సాధించుకోవడానికి అవకాశం ఉంటుందని ఉద్యోగులకు విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్రకోశాధికారి గిరికుమార్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నాగమణి, నంద్యాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి.కామేశ్వర్ రెడ్డి, రామచంద్రరావు, ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ నాయకులు, ఎపి అమరావతి జెఎసి నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జేఏసీ చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు



గడపగడపకులో పాల్గొన్న వైసీపీ నాయకులు

సిఎం జగన్‌తోనే రాష్టాభివృద్ధి : వైసిపి

ప్రజాశక్తి -ప్యాపిలి

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని జెడ్పిటిసి బోరిడీ శ్రీరామారెడ్డి, వ్యవసాయ శాఖ సలహా మండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వర్ రెడ్డి, ఎంపీపీ గోకుల్ లక్ష్మి పేర్కొన్నారు. మండలంలోని జక్కసాని కుంట్ల గ్రామంలో గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. వారు ఇంటింటికి తిరుగుతూ లబ్ధి పొందిన పథకాల గురించి వివరించారు. జగన్మోహన్ రెడ్డి అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఫజల్ రహమాన్, డిటీ మారుతి, ఈఓఆర్డి బాలకృష్ణ, ఏవో సెక్షావలి, భాస్కర్ రెడ్డి, శ్రీనివాస రెడ్డి, జయరాం రెడ్డి, ప్రసాదు పాల్గొన్నారు.

ప్రైవేట్ హాస్పిటల్స్ 23లోగా రిజిస్ట్రేషన్ పత్రాలు సమర్పించాలి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల పట్టణంలోని అన్ని ప్రైవేట్ హాస్పిటల్స్ యజమానులు హాస్పిటల్స్‌కి సంబంధించిన రిజిస్ట్రేషన్ పత్రాలు (ఏపీ ఆలోపాతిక్ ప్రైవేట్ మెడికల్ కేర్ ఎస్టేబులిషమెంట్స్ రిజిస్ట్రేషన్ అండ్ రెగ్యులషన్స్ (యాక్ట్ 2002) యాజమాన్యానికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాలన్ని ఈ నెల 23 తేదీలోగా నంద్యాల పురపాలక సంఘం నందు మున్సిపల్ హెల్త్ ఆఫీసర్‌కు సమర్పించాలని మున్సిపల్ కమిషనర్ సి రవిచంద్ర రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. లేనియెడల సంబంధిత హాస్పిటల్ యొక్క సివిల్ రిజిస్ట్రేషన్ సిస్టం లాగిన్స్ నిలిపి వేయబడునని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

పెళ్లి కాలేదని యువకుడు ఆత్మహత్య

ప్రజాశక్తి - మహానంది

పెళ్లి కాలేదని యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మహానంది మండలంలోనీ గాజులపల్లి గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. మండలంలోని గాజులపల్లెలో ఒక కూల్ డ్రింక్ షాప్‌లో పనిచేస్తున్న పవన్ కుమార్ (23) నిప్పంటించుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు మృతుడి తల్లి కడియం నారాయణమ్మ ఫిర్యాదులో పేర్కొన్నట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కొలిమిగుండ్ల మండలం తిమ్మనాయుని పేట గ్రామానికి చెందిన మృతుడు గత కొంతకాలం నుంచి గాజుల పల్లెలోని ఓ కూల్ డ్రింక్స్ దుకాణంలో పనిచేస్తున్నాడు.

వరుస దొంగతనాల నుండి ప్రజలను కాపాడండి : సిపిఎం

ప్రజాశక్తి - ఆత్మకూరు

పట్టణంలోని పలు వీధులతో పాటు శివారు కాలనీలో జరుగుతున్న వరుస దొంగతనాల నుంచి ప్రజలను కాపాడాలని సిపిఎం పట్టణ కార్యదర్శి ఎ. రణధీర్, మండల కార్యదర్శి నరసింహ నాయక్, పట్టణ నాయకులు ఎన్ స్వాములు, ఏ సురేంద్ర, డి.రామ్ నాయక్ లు అన్నారు. గురువారం నాడు వారు విలేకరులతో మాట్లాడుతూ పట్టణంలోని స్వరాజ్ నగర్, వెంగళరెడ్డి నగర్, సాయిబాబా కాలనీ తదితర కాలనీలతో పాటు పట్టణ శివారులో జగనన్న కాలనీలలో దొంగతనాలు ఈ మధ్యకాలంలో పెరిగాయన్నారు. వరుస దొంగతనాలతో పట్టణ ప్రజలు భయభ్రాంతులకు గురి అవుతున్నారన్నారు. అదేవిధంగా మహిళలు మధ్యాహ్న సమయంలో పిల్లలకు భోజనాలు తినిపించేందుకు పాఠశాలలకు వెళ్లిన సమయంలో అదునుగా భావించిన దొంగలు పట్టపగలే బరితెగిస్తున్నారన్నారు. పట్టణంతోపాటు శివారులోని జగనన్న కాలనీలలో దొంగలు పడి తాళాలు పగలగొట్టి బంగారు ఆభరణాలు నగదు మోటార్ సైకిల్స్ ఆటోలు అపహరిస్తున్నారన్నారు. ప్రజలు రద్దీగా తిరిగే వీధులలో కూడా దొంగలు స్వైర విహారం చేయడం ఆశ్చర్యానికి గురిచేస్తుందన్నారు. పోలీస్ అధికారులు దొంగతనాల నుంచి ప్రజలను కాపాడాలని అలాగే రాజధానికి వెళ్లే మార్గంలో ఉన్న ఆత్మకూరు పోలీస్ స్టేషన్‌కి కూడా తగినంత సిబ్బందిని పెంచాలని వారు డిమాండ్ చేశారు.



మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

లారీ కార్మికుల జీతభత్యాల అగ్రిమెంట్‌ను అమలు చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి - బేతంచెర్ల

మండలం లారీ డ్రైవర్ క్లీనర్ల జీతభత్యాలపై అగ్రిమెంట్ ఒప్పందము లారీ యజమానులు అమలు చేయాలని బేతంచర్ల మండలం లారీ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి వై.బి. వెంకటేశ్వర్లు, సిఐటియు గౌరవ అధ్యక్షులు ఎస్ సాధిక్ హుస్సేన్ లారీ యజమానులకు డిమాండ్ నోటీసును గురువారం అందజేశారు. ఈ సందర్భంగా సాధిక్ హుస్సేన్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ లారీ డ్రైవర్ క్లీనర్ల జీతభత్యాల అగ్రిమెంటు పూర్తయి నాలుగు సంవత్సరాలు కావస్తుందని అన్నారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి లారీ డ్రైవర్ల సమస్యలు జీతభత్యాలు వంటి సమస్యలు చర్చించి పరిష్కరించుకొని ఒక ఒప్పంద అగ్రిమెంట్‌ను చేసుకునే పరిస్థితి కొనసాగుతూ ఉండేదని, కరోనా వల్ల లారీ యజమానులను జీతభత్యాలు పెంచాలని అడిగే పరిస్థితి లేకపోయిందన్నారు. ప్రస్తుతం నిత్యవసర సరుకులు ధరలు విపరీతంగా పెరగడంతో లారీ డ్రైవర్, క్లీనర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేయక తప్పడం లేదని అన్నారు. అనంతరం బేతంచర్ల లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కేపీ శ్రీనివాసరెడ్డి, కె నాగరాజులకు లారీ కార్మికుల డిమాండ్ నోటీసును బేతంచెర్ల లారీ వర్కర్స్ యూనియన్ బృందం అందజేసింది. కార్మికుల సమస్యల త్వరగా పరిష్కరించే విధంగా లారీ ఓనర్స్ అసోసియేషన్‌లో చర్చించి పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో లారీ డ్రైవర్లు క్లీనర్లు కె రామకృష్ణ, జై శ్రీనివాసులు, ఈనుస్, పెద్దన్న ఎస్ఏ కలాం, బి.మహేశ్వర్ రెడ్డి, భాస్కర్, గురునాథు స్వామి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.



డిమాండ్ నోటీసు ఇస్తున్న నాయకులు

ఘనంగా గణిత దినోత్సవం

ప్రజాశక్తి - అవుకు

పట్టణంలోని ప్రభుత్వ మోడల్ పాఠశాలలో రామానుజన్ జయంతి వేడుకలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా దివంగత ఎమ్మెల్సీ చల్లా భగీరథరెడ్డి సతీమణి జడ్పిటిసి సభ్యురాలు చల్లా శ్రీలక్ష్మి పాల్గొని రామానుజన్ చిత్రపటం వద్ద జ్యోతులను వెలిగించి, నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడారు. గణితంలో క్విజ్ నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ఆమె సొంతంగా బహుమతులను అందించారు. అనంతరం గణిత శాస్త్ర ఉపాధ్యాయులు స్వామి రమణ నిర్మలలను పూలమాలలతో అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుబ్బరాయుడు, మునీంద్ర,బషీర్, సాంబశివ, ముఖేష్, మున్నా,రమణ, సౌజన్య, భాను,శ్రీలత,దస్తగిరమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు. **ప్యాపిలి :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు డాక్టర్ టి. సురేశ్ బాబు ఆధ్వర్యంలో గణిత శాస్త్ర దినోత్సవం సందర్భంగా శ్రీనివాసరామానుజన్ పటానికి నివాళి అర్పించారు. ఉపాధ్యాయులు తలితకుమారి, విజయలక్ష్మి, గోపాల్, ప్రేమకుమార్, లక్ష్మానాయక్ , శేషయ్య, సుజాత, జీవలత, ప్రకాశ్ బాబు పాల్గొన్నారు. **సంజామల:** మండలంలోని అన్ని పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలను నిర్వహించారు. జడ్పి పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు మాట్లాడుతూ గణితంతో తార్కిక చింతన వస్తుందని అన్నారు. **బాల అకాడమీ పాఠశాలలో నంద్యాల :** పట్టణంలోని పార్క్ రోడ్డు సమీపంలో గల బాల అకాడమీ పాఠశాలలో గణిత దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రావుస్ కళాశాల అధినేత అప్పారావు, రావుస్ కళాశాల ప్రిన్సిపల్ సుంకయ్య మ్యాథమెటిక్స్ హెచ్.ఓ.డి. రఘురాం హాజరయ్యారు. ముఖ్య అతిథులు అప్పారావు పాల్గొని మాట్లాడారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ ఎం.జి.వి. రవీంద్రనాథ్, ప్రిన్సిపల్ మాధవీలత మాట్లాడారు. **సిరివెళ్ల :** మండల కేంద్రంలోని స్థానిక ఆదర్శ, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో గణిత శాస్త్ర దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్, గణిత వస్తు ప్రదర్శన పోటీలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు ఇష్రాత్ బేగం, గణిత శాస్త్ర ఉపాధ్యాయులు సంజీవ రెడ్డి, షావలి, నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. తరువాయి 6వ పేజీలో..





క్రిస్మస్ కేక్ కట్ చేస్తున్న దృశ్యం

ఇండస్ హాస్పిటల్‌లో సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ఇండస్ హాస్పిటల్‌లో సెమీ క్రిస్మస్ వేడుకలను వైద్యులు, సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు శ్రీనివాస్ సెంటర్లోని ఇండస్ హాస్పిటల్‌లో ప్రముఖ కార్డియాలజిస్టులు డాక్టర్ క్రాంతి చైతన్య, డాక్టర్ జహంగీర్, డాక్టర్ మురళీకృష్ణ, కార్డియో థోరాసిక్ సర్జన్ శ్రీనివాస్ నేరెళ్ల కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు సిబ్బందికి ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ ప్రత్యేకతను వివరించారు.

వార్డుల్లో సమస్యలు పరిష్కరించాలి : కమిషనర్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

వార్డుల్లో సమస్యలు లేకుండా చూడాలని మున్సిపల్ కమిషనర్ సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. గురువారం ఉదయం సాయిబాబా నగర్ (25వ వార్డు) నందు పారిశుధ్య పనులను, నీటి సమస్యలను గురించి వార్డు కౌన్సిలర్ కృష్ణ మోహన్‌తో కలిసి మునిసిపల్ కమిషనర్ రవి చంద్రారెడ్డి తెలుసుకున్నారు. మునిసిపల్ వాటర్ ఫిట్టర్, శానిటేషన్ మేస్త్రి తదితరులు, పాల్గొన్నారు.

పేద విద్యార్థికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

అనంత కళాశాలలో ఇంటర్ విద్యను అభ్యసిస్తున్న పేద విద్యార్థి రుద్రవరం గ్రామానికి చెందిన వంశీకి అనంత కళాశాల అధినేత అనంత రామసుబ్బారెడ్డి రూ.6500లు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ అనంత కళాశాలలో ఇంటర్ రెండవ సంవత్సరం సిఇసి చదువుతున్న వంశీ ఈనెల 17న మోటార్ సైకిల్ పై ఇంకో వ్యక్తితో కలిసి కోవెలకుంట్లకు వెళ్లి తిరిగి రుద్రవరం కు వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయాలు కావడంతో కర్నూలు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు. అనంత కళాశాల విద్యార్థిని, విద్యార్థులు, అధ్యాపకులతో విరాళాలు పోగుచేసి నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు వెంకటేశ్వర్లు, నాగలక్ష్మి విద్యార్థులు పాల్గొన్నారు.





జిల్లా మహాసభలను జయప్రదం చేయండి : సిఐటియు

శిరివెళ్ల : ఈనెల 27, 28వ తేదీల్లో నంద్యాల పట్టణంలో నిర్వహించే సిఐటియు నంద్యాల జిల్లా రెండవ మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు యేసు రత్నం, సిఐటియు జిల్లా నాయకులు వెన్న, బాల వెంకట్ పేర్కొన్నారు. మండల మహాసభ సిఐటియు మండల నాయకులు సువర్ణ అధ్యక్షతన శిరివెళ్లలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం కార్మిక ఉద్యోగులను పెట్టుబడిదారులకు అనుకూలంగా నిర్ణయాలు చేస్తూ కట్టు బానిసలుగా చేస్తుందన్నారు. దీనికి వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్యమాలు చేయాలన్నారు. స్కీం వర్కర్లకు కనీస వేతనం రూ.25వేలు ఇవ్వాలని కోరారు. రూపాయలు ఇవ్వాలని కార్మికుల సమస్యలపై పోరాటానికి అందరూ ఐక్యంగా ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం సిరివెళ్ల మండల కమిటీ ఎన్నుకోవడం జరిగింది. సిఐటియు సిరివెళ్ల మండల అధ్యక్షులుగా సువర్ణ కార్యదర్శిగా రఫీ, ఉపాధ్యక్షులుగా రామకృష్ణ, చెన్నమ్మ, సహాయ కార్యదర్శులుగా మాలి బాష, రాజేశ్వరి, మండల కమిటీ సభ్యులుగా మాల్ బాషలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆటో, ఆశ, వీవోఏ, వీఆర్ఏ, స్వచ్ఛభారత్ కార్మికులు పాల్గొన్నారు.

టెన్త్ మాదిరి ప్రశ్నా పత్రాలు విడుదల

ప్రజాశక్తి -ప్యాపిలి

యుటిఎఫ్ రాష్ట్ర శాఖ అత్యంత ప్రతిభావంతులైన, నిష్ణాతులైన ఉపాధ్యాయులచే రూపొందించిన పదవ తరగతి మాదిరి ప్రశ్న పత్రాలను ప్యాపిలి బాలికల ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో ప్రధానోపాధ్యాయులు సుజాత, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీమతి శాంతి ప్రియ, యుటిఎఫ్ సీనియర్ నాయకులు లతీఫ్ గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఇందులో ఉన్న అన్ని అంశాలను క్షుణ్ణంగా చదివి సాధన చేసినట్లైతే మంచి మార్కులు తెచ్చుకునే అవకాశం ఉందని అన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ మండల ఆర్థిక కార్యదర్శి తులసి వెంకట మోహన్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముగిసిన జ్యోతి విద్యా నికేతన్ వైజ్ఞానిక ప్రదర్శనలు

ప్రజాశక్తి - కోవెలకుంట్ల

పట్టణంలోని స్థానిక జ్యోతి విద్యానికేతన్ స్కూల్ నందు నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనలు బుధవారం ముగిశాయి. ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో 250 ప్రాజెక్ట్స్ నైపుణ్యం ప్రదర్శించి అందులో వర్కింగ్ ప్రాజెక్ట్ క్ట్స్ 80 మరియు డిస్ప్లే ప్రాజెక్ట్స్ 180 ప్రాజెక్ట్స్ లో జ్యోతి విద్యానికేతన్ స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. పర్యవేక్షణకు కోవెలకుంట్ల డివిజన్ లో ఉన్న పాఠశాలలు పాల్గొన్నాయి. అకాడమిక్ ఎక్స్పో ముగింపు కార్యక్రమాల గోస్పాడు హెచ్ఎం సుబ్రహ్మణ్య శర్మ, శివశంకర్ రెడ్డి రిటైర్డ్ హెచ్ఎం పాల్గొన్నారు. వారిని జ్యోతి విద్యానికేతన్ స్కూల్ కరస్పాండెంట్ సవిత్ నాథ్ రెడ్డి, ప్రిన్సిపల్ సింధూరి, డైరెక్టర్ అశోక్ రెడ్డిలు శాలువాలతో సన్మానించి మెమెంటోలను అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.



సన్మానం చేస్తున్న జ్యోతి స్కూల్ యాజమాన్యం

క్రికెట్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి - నందికొట్కూరు

క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకొని టిడిపి ఆధ్వర్యంలో పట్టణంలో క్రికెట్ పోటీలను నంద్యాల పార్లమెంట్ అధ్యక్షులు గౌరు వెంకట రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు నియోజకవర్గం అధికార ప్రతినిధి డాక్టర్ కాకరవాడ చిన్న వెంకటస్వామి, టిడిపి పట్టణ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, మైనారిటీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి షకీల్ అహ్మద్, ఐటిడిపీ అధ్యక్షులు ముర్తుజావలి, లీగల్సెల్ నాయకులు జాకీర్ హుస్సేన్, బీసీ సెల్ అధ్యక్షులు వేణుగోపాల్, ఎస్సీ సెల్ నాయకులు జయసూర్య, జయాకర్, మైనారిటీ సెల్ నాయకులు కలిలులాబేగ్, వార్డు ఇన్చార్జిలు కళాకారు, వంశీ, గిరి, వెంకటేష్, తెలుగు యువత అధ్యక్షులు కుమార్, బ్రంహ, చాంద్, మట్ట తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



పోటీలను ప్రారంభిస్తున్న గౌరు

గంగుల తిమ్మారెడ్డి కళాశాలలో క్రిస్మస్ వేడుకలు



కేక్ కట్ చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - శిరివెళ్ల

మండల పరిధిలోని యర్రగుంట్ల గ్రామంలోని గంగుల తిమ్మారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ప్రిన్సిపల్ దేవిశెట్టి శ్రీనివాసులు, కళాశాల అధ్యాపకులు,అధ్యాపకేతర సిబ్బంది సమక్షంలో క్రిస్మస్ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ కసెట్టి పాపోడు, రత్నాకర్లు క్రిస్మస్ సందేశం గురించి వివరించారు. ప్రతి ఒక్కరూ కలిసిమెలిసి సోదర భావంతో ముందుకు సాగాలని పేర్కొన్నారు. అంతకముందు ఉదయం గణిత దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమ ంలో కరిముల్లా బాష, బాల చింతలయ్య, రాజ గోపాల్ చెన్నుడు, రాజు, విక్టర్,మేరీ మెర్లిన్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

జయమ్మ కుటుంబానికి అండగా నిలిచిన సీఎం వైఎస్ జగన్

ప్రజాశక్తి - జూపాడు బంగ్లా

ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్రెడ్డి మరోసారి తన మంచితనాన్ని చాటుకున్నారు. పారుమంచాల గ్రామంలో టీటీడీ ఈవో ధర్మారెడ్డి కుటుంబాన్ని పరామర్శించి తిరిగి వెళ్తున్న సమయంలో ఆ గ్రామానికి చెందిన జయమ్మ అనే మహిళ సీఎం వైయస్ జగన్ను కలిశారు. తన కుమారుడు యోగి కిడ్నీ సమస్యతో బాధపడుతున్నాడని, డయాలసిస్ చేయించుకుంటూ ఇబ్బందులు పడుతున్నట్లు సీఎంకి తన కుమారుడి అనారోగ్య సమస్య వివరించింది. అంతేకాక కుమారుడికి అవసరమైన వైద్య సహాయం, పెన్షన్ మంజూరు చేయాలని ముఖ్యమంత్రిని అభ్యర్థించింది.వెంటనే స్పందించిన సీఎం వైయస్ జగన్.. తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా నంద్యాల జిల్లా కలెక్టర్కు ఆదేశాలు జారీ చేశారు. దీంతో నంద్యాల జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ శామూన్ జయమ్మ కుటుంబానికి అవసరమైన సాయం చేసేందుకు తగిన చర్యలు తీసుకున్నారు.

రాష్ట్రంలో అరాచక పాలన : టిడిపి

ప్రజాశక్తి - ప్యాపిలి

రాష్ట్రంలో వైసిపి అరాచకపాలన నడుస్తుందని, పోలీసులను అడ్డం పెట్టుకొని టిడిపి నాయకుల కార్య కర్తలపై అక్రమ కేసులు బనా నాయిస్తున్నారని డోన్ నియోజకవర్గం ఇంచార్జ్ ధర్మవరం సుబ్బారెడ్డి, బీసీ సాధికారిక చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్ పేర్కొన్నారు. గురువారం సాయంత్రం ఒకటవ వార్డులో ఇదేమికర్మ మన రాష్టానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి పాలనలో రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువయిందన్నారు. టిడిపి హయాంలో సంక్రాంతి కానుక, దుల్హన్ పథకం అందించేవారని అన్నారు. మైనార్టీల సంక్షేమ రుణాలు అందించెవారని అలాంటి పథకాలు లేకుండా మాయం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర వెంకటేశ్వర రెడ్డి, రామ సుబ్బయ్య, సుంకయ్య, రామ్మోహన్, ఖాజాబీర్, సుదర్శన్, చల్లా వీర రామాంజనేయులు, మల్లికార్జున, అభిలాష్ రెడ్డి, గోపాల్ రెడ్డి, పుల్లారెడ్డి, నారాయణ పాల్గొన్నారు. **బేతంచెర్ల :** ప్రజలపై భారాలు మోపుతున్న వైసిపి ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని బేతంచెర్ల తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ ఉన్నం ఎల్ల నాగయ్య, పట్టణ కార్యదర్శి శిక్షావల్లి చౌదరి అన్నారు. పట్టణంలోని ఐదవ వార్డు నందు రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్ల నాగయ్య శిక్షావల్లి చౌదరి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చంద్రశేఖర్ చౌదరి, రమేష్ రెడ్డి, వాణిజ్య కమిటీ అధ్యక్షుడు రేగటి భీమారెడ్డి, కానాల అంజి, సెటిల్మెంట్ శెట్టి ము ల్లా, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా పివి రావు వర్ధంతి వేడుకలు

ప్రజాశక్తి - బనగానపల్లె

మాల మహానాడు వ్యవస్థాపకులు పివి రావు వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం పట్టణంలో మాలమహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు కేడం. సుబ్బరాయుడు ఆధ్వర్యంలో పివి రావు 17వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుబ్బరాయుడు మాట్లాడుతూ పివి రావు దళితులకు చేసిన సేవ మరువలేనివి అన్నారు. మాల మహానాడు నాయకులు బెలుం కంబయ్య, కైప శిఖమని, వెంకటేశ్వర్లు, అప్పలపురం సత్యరాజు, కష్ణగిరి ప్రసాద్, సుబ్బరాయుడు, తదితరులు పాల్గొన్నారు. **నందికొట్కూర్ :** పట్టణంలోని మాల మహానాడు కార్యాలయంలో టౌన్ అధ్యక్షులు వనముల నాగన్న, అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా తాలూకా అధ్యక్షులు పబ్బాతి శివ ప్రసాద్ హాజరయ్యి పివి రావుకి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సీనియర్ నాయకులు నాగేంద్ర, నడిపన్న, శ్రీను, శేఖర్,విజయ్ కుమార్ పాల్గొన్నారు. **నంద్యాల అర్బన్ :** స్థానిక నిశాంతి భవనం నంద్యాల నందు మాల మహానాడు దళిత ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మాల మహానాడు ఉద్యమ నేత సామాజిక విప్లవకారుడు పివి రావకి నివాళు లర్పించారు. వర్ధంతి సభలో మాల మహానాడు, దళిత, ప్రజా సంఘాల నాయకులు, దళిత న్యాయవాదుల ఫోరం అధ్యక్షుడు న్యాయవాది రాంప్రసాద్, వైసి పుల్లయ్య, వెంకటేశ్వర్లు, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు పెరుమాళ్ళ రాముడు, తదితరులు పాల్గొని మాట్లాడారు.



పివి రావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

అధికారుల సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి - బనగానపల్లె

గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి అధికారులకు కృషి చేయాలని ఎంపీడీవో శివరామయ్య, ఎంపీపీ మానసవీణలు పేర్కొన్నారు. గురువారం పట్టణం లోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మానసవీణ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల పద్దులపై అధికారులు మాట్లాడారు. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సాయి కృష్ణ మాట్లాడుతూ మండలంలో జలజీవన్ పథకం కింద రూ.ఐదు కోట్ల 40 లక్షలు నిధులు మంజూరు అయ్యాయని, వీటి పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. ఓహెచ్ఆర్ ట్యాంకులలను నిర్మించను న్నట్లు తెలిపారు. విద్య శాఖపై ఎంఈఓ స్వరూప మాట్లాడు తూ మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో నాడు నేడు పథకం కింద పాఠశాలలను అన్ని విధాల అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఎర్రగుడి ఎంపిటిసి సభ్యులు సుధాకర్ రెడ్డి, సర్పంచ్ అల్లే సుప్రజ, అల్లే సురేష్ రెడ్డిలు మాట్లాడారు. కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యురాలు లక్ష్మీసుబ్బమ్మ, మండల ఉపాధ్యక్షురాలు మంగవరపు లక్ష్మీ దేవి, సర్పంచ్ ఈసారి ఎల్లమ్మ, హౌసింగ్ డిఇ కృష్ణారెడ్డి, ఇల్లూరు కొత్తపేట సర్పంచ్ వెంకటరమణ, తమ్మడపల్లె సర్పంచ్ వెంకట్రామిరెడ్డి, పాతపాడు సర్పంచ్ బెడదల మహేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు : జెకెఆర్

ప్రజాశక్తి - బనగానపల్లె

విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని జెకెఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు జెఎస్ బ్రహ్మనంద చారి పేర్కొన్నారు. గురువారం మండలంలోని నందవరం జిల్లా పరిషత్ పాఠశాలలో జెకెఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జెఎస్ఎస్ బ్రహ్మనందచారి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం జోగులాంబ గద్వాల పట్టణానికి చెందిన విద్యా వారధి ఫౌండేషన్ అధ్యక్షుడు జి సుబ్బరాజు సహకారంతో ప్రముఖ రచయిత యండమూరి వీరేంద్రనాథ్ రచించిన మొదటి ర్యాంకు వంద సూత్రాలు పుస్తకాలు100 పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం బ్రహ్మన ఒద చారి మాట్లాడారు. పాఠశాల హెచ్ఎంజి బయన్న, వ్యాయామ ఉపా ధ్యాయుడు వెంకటేశ్వర్లు, శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం వీడండి : ఎపిఒ

ప్రజాశక్తి - ఉయ్యాలవాడ

విధుల్లో నిర్లక్ష్యం వీడాలని ఉపాధి ఏపీవో రవి ప్రకాష్ అన్నారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్తో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో 50 మందికి చొప్పున మండలానికి వెయ్యి మంది లేబర్ కూలీలను పెంచాలన్నారు. ప్రతి జాబ్ కార్డుకు ఆధార్ అనుసంధానం చేయాలని ఆయన తెలిపారు. విధుల్లో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



పురుగు మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి - ఉయ్యాలవాడ

మండలంలోని రూపనగుడి గ్రామానికి చెందిన ముసలిగాళ్ళ పుష్పరాజు (44) గురువారం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకు న్నాడు. వివరాల మేరకు.. ఈనెల 20వ తేదీన ఉదయం 9 గంటలకు ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగు మందు తాగాడు. కుటుంబీకులు గమనించి నంద్యాల పట్టణంలోని ఉదయానంద వైద్యశాలకు తరలించి అక్కడ చికిత్స అందిస్తుండగా చికిత్స పొందుతూ కోలుకోలేక గురువారం మృతి చెందాడు. మృతుడి భార్య రావే కమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు జడ్పి విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి - కొత్తపల్లి

రాష్ట్రస్థాయి పోటీలకు మండల కేంద్రంలోని జడ్పి ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుబ్బారెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు మురళి నాయక్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెలలో కర్నూల్లో నిర్వహించిన ఆర్చరీ పోటీల్లో ప్రతిభ కనభరిచి, రాష్ట్ర స్థాయికి అండర్–17 విభాగం నుంచి లింగన్న ఎంపికయ్యారు. అండర్– 14 విభాగం నుంచి వాలీబాల్ క్రీడ పోటీల నుంచి దుష్యంతు కుమార్ విద్యార్థి ఎంపిక కావడం జరిగిందన్నారు. ఎంపికైన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయ బృందం తల్లిదండ్రులు పలు సీనియర్ క్రీడాకారులు అభినందనలు తెలిపారు.



ఎంపికైన విద్యార్థులు

రాజకీయల కోసమే రాయలసీమ వాదం

- జై లక్ష్మీ నరసింహ యాదవ్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

రాజకీయాల కోసమే రాయలసీమ వాదంను కొన్ని రాజకీయ పార్టీలు చేస్తున్నాయని కాంగ్రెస్ నంద్యాల పార్లమెంట్ జిల్లా డిసిసి అధ్యక్షులు జై లక్ష్మీనరసింహా యాద్ పేర్కొన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ రాయలసీమను అధికారంలో ఉన్న వైసిపి, ప్రతిపక్ష పార్టీ టిడిపి రాయలసీమను మోసం చేస్తూనే ఉన్నాయన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలోని ప్రస్తుతం ఉన్న జగన్ ప్రభుత్వం కర్నూల్లో హైకోర్టు ఏర్పాటు చేస్తామని చెప్పినప్పటికీ కేంద్రం నుంచి అనుమతి లేదని సాకులతో నాటకాలు ఆడుతున్నాయని అన్నారు. 2014లో అమరావతి వద్దు కర్నూలు రాజధాని కావాలని పోరాటం చేస్తే అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం తనతో పాటు మరీ కొంతమంది విద్యార్థి సంఘాల నాయకులపైన 24 కేసులు నమోదు చేసిందని గుర్తు చేశారు. అందులో ఒక కేసు కోర్టులో కొట్టివేయడం జరిగిందన్నారు. టిడిపి ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండా గుడ్డిగా రాజధాని ఏర్పాటు చేసిందన్నారు. ఇప్పటికైనా వైసిపి ప్రభుత్వం కర్నూలులో హైకోర్టు ఏర్పాటుకు శంకుస్థాపన చేయాలని, లేకపోతే పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు.

27న ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

ప్రజాశక్తి - పగిడ్యాల

క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని మండలంలోని పాత ముచ్చుమర్రి గ్రామంలో ఈ నెల 27వ తేదిన ఉమ్మడి జిల్లా స్థాయి పురుషుల కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వహకులు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కబడ్డీ పోటీలను మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్రెడ్డి ప్రారంభిస్తా రన్నారు. పాల్గొనే జట్లు రూ 400 ప్రవేశ రుసుం చెల్లించాలన్నారు. ఈ నెల 28న ప్రముక వైద్యురా లు బైరెడ్డి శబరి చేతుల మీదుగా బహుమతలు ప్రదానం చేయాడం జరుగుతుందన్నారు. ఆదేవిదంగా మహిళల ఓపెన్ కబడ్డీ పోటీలను ఈ నెల 26వ తేదిన నిర్వహించాడం జరుగుతుంనద్నారు. మహిళ జట్లకు ఎటువంటి ప్రవేశం రుసుం లేదని తెలిపారు. వివరాలకు ఆర్గనేజర్స్, పిఈటిలు కొండెపోగు చిన్న సుంకన్న సెల్ నెంబర్ 9980196883, కాటం బాబు 7032007601లను ఫోన్ చేయలని కోరారు.

గ్రామ సచివాలయంలో దొంగలు

ప్రజాశక్తి - పాణ్యం

పాణ్యం మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామ సచివాలయంలో దొంగలు పడ్డారు. బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ప్రవేశించి దొంగ తనానికి ప్రయత్నించారు. పేపర్లు తప్ప ఏమి లేకపోవడంతో వెనుదిరిగారు.ఇది ఆకతాయిల పన లేక దొంగల పన అని క్రైమ్ బ్రాంచ్ అధికారి భరత్ విచారణ చేసి జిల్లా పోలీస్ అధికారికి నివేదికను అందిస్తాము అన్నారు. పాణ్యంలో ఇటీవల దొంగతనాలు పెరిగి పోవడంతో జనాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పోలీస్ అధికారులు గస్తీ ముమ్మరం చేయాలని కోరుతున్నారు.

అర్బన్ హెల్త్ సెంటర్ నిర్మాణ పనులు పరిశీలన

ప్రజాశక్తి - ఆత్మకూర్



ఆత్మకూరు మున్సిపాలిటీ 21వ వార్డులో నిర్మిస్తున్న అర్బన్ హెల్త్ సెంటర్ భవన నిర్మాణ పనులను వార్డు కౌన్సిలర్ బోయ లక్ష్మమ్మ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రూ.కోటి నిధులతో నిర్మించిన పట్టణ ఆరోగ్య కేంద్రం నిర్మాణం అత్యంత వేగవంతంగా పూర్తి కావచ్చిందని అన్నారు. అర్బన్ హెల్త్ సెంటర్ నిర్మాణం వల్ల పట్టణంలో అర్బన్ కాలనీ, వెంగల రెడ్డి నగర్ , అయ్యప రెడ్డి నగర్తో పాటు దుద్యాలరస్తా జగనన్న కాలనీ కి చెందిన పట్టణ పేద ప్రజలకు ఉచిత వైద్య స్నాకర్యం లభిస్తుందన్నారు. త్వరలోనే ఎమ్మెల్యే ప్రారంభించనున్నారని తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో చెంచు యువకుడు మృతి

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్



మండలంలోని మాయని చెరువు చెంచు గూడానికి చెందిన ఆర్తి గురవయ్య (38) అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. వివరాల మేరకు.. ఓంకారం సమీపంలోని చెంచు కాలనీలో గురవయ్య నివసిస్తున్నాడు. బుధవారం రాత్రి పది గంటల సమయంలో ఫోన్ కాల్ రావడంతో తాను సోమయాజుల పల్లె గ్రామానికి వెళ్ళొస్తానని కుటుంబ సభ్యులకు చెప్పి తన బైకుపై వెళ్లాడు. తెల్లవారేసరికి రోడ్డు పక్కన కాలువలో పడి ఉండడాని గమనించిన గ్రామస్తులు కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. సంఘటన జరిగిన విషయాన్ని విఆర్వో ద్వారా తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి, పోస్టుమార్టం నిమిత్తం నంద్యాల సర్వజన ఆసుపత్రికి పంపారు. పోలీసులు రోడ్డు ప్రమాదంలో మరణించినట్లు కేసు నమోదు చేయడం జరిగింది. అయితే మృతుడి కుటుంబ సభ్యులు ఫోన్ కాల్ చేసిన వ్యక్తులే గురువయ్యను హతమార్చి రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించారని అనుమానాన్ని వ్యక్తం చేస్తున్నారు.

గురువయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఐటీడీఏ బి పి ఓ రవీంద్రారెడ్డి

చెరువు చెంచు గుడానికి చెందిన గురవయ్య మృతి చెందినట్లు విషయం తెలుసుకున్న ఐటీడీఏ పీవో రవీంద్రారెడ్డి వెంటనే సంఘటన స్థలానికి పరిశీలించి గురువయ్య కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా గురువయ్య భార్య లక్ష్మీదేవికి రూ పదివేలు ఆర్థిక సహాయం చేశారు. జీవనోపాధిక సంబంధించి ఐటీడీఏ ద్వారా అనేక సదుపాయాలు కల్పిస్తామని ఆయన తెలిపారు.

10 కుటుంబాలు టిడిపి నుండి వైసీపీలో చేరిక

ప్రజాశక్తి - బనగానపల్లె

మండలంలోని కటికవాని కుంట గ్రామానికి చెందిన టిడిపికి చెందిన 10 కుటుంబాలు ఆ పార్టీని వీడి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సమక్షంలో వైసిపిలో చేరాయి. గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి నివాసంలో గ్రామానికి చెందిన టిడిపి నాయకులు బోయ భూపాల్,మచ్చ భాస్కర్,చాకలి శ్రీనివాసులు,పర్లపాటి కృష్ణుడు, పి మధు, తిమ్మయ్యలు వైసీపీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తూ ఉండడంతో వాటికి ఆకర్షితులై టిడిపి పార్టీని వీడి వైసిపిలో చేరారని తెలిపారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు కుంచె మల్లేష్ రెడ్డి, శ్రీకాంత్,నాగయ్య,నాగరాజు,బోయ మల్లేష్,ప్రసాద్ లు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సమక్షంలో వైసీపీలో చేరుతున్న టిడిపి నాయకులు

రబీ పంట నమోదు పూర్తి చేయాలి

ప్రజాశక్తి - కొత్తపల్లి

రబీ పంటల నమోదును త్వరగా పూర్తి చేయాలని సహాయ వ్యవసాయ సంచాలకులు ఆంజనేయ తెలిపారు. గురువారం మండలం లోని ఎదురుపాడు, గోకవరం రైతు భరోసా కేంద్రాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పంటను నమోదు చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మహేష్, వ్యవసాయ విస్తరణ అధికారి వెంకట నారాయణ, రైతు భరోసా కేంద్ర సిబ్బంది, గోకవరం సర్పంచ్ కలుబండి.మారెన్న, రైతులు పాల్గొన్నారు. **ఆత్మకూర్ :** రబీలో సాగు చేసిన పంటలను నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి డి.విష్ణు వర్ధన్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని ముష్టపల్లెలో ఈ – పంట నమోదు జరుగుతున్న విధానాన్ని పరిశీలించారు. ఈ పంట నమోదు చేసుకున్న రైతులకు మాత్రవే పంట నష్ట పరిహారం, మద్దతు ధర, పంటల భీూ తదితర పథకాలు వర్తిస్తాయని తెలిపారు.

కరోనా పట్ల ప్రజల ప్రవర్తన చేయండి

ప్రజాశక్తి - ఉయ్యాలవాడ

ప్రస్తుతం విస్తరిస్తున్న కరోనా పట్ల ప్రజల ప్రభుత్వం చేయాలని మండల వైద్య అధికారి శివలింగమ్మ తెలిపారు. గురువారం మండలంలోని ఏఎన్ఎంలతో ఆమె సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మాస్క్, శానిటైజర్ ధరించి ఉండాలని తెలిపారు. పరిశుభ్రత ఉండేలాగా ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బందికి తెలిపారు. కార్యక్రమంలో ఎంపీహెచ్వో మునిస్వామి పాల్గొన్నారు. **కొత్తపల్లి :** మండలంలోని దుద్యాల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో క్షయ వ్యాధి, కరోన వైరస్ల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆత్మకూరు టీబీ యూనిట్ టీబీ సూపర్వైజర్ రవికుమార్ కరోన, క్షయ రాకుండా తీసుకోవాల్సి జాగ్రత్తల గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆయుబ్ అహమ్మద్, ఉపాధ్యాయులు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైద్య అధికారి శివలింగమ్మ

ఘనంగా గణిత దినోత్సవం

5వ పేజీ తరువాయి..

నంద్యాల : స్థానిక శ్రీ రామకృష్ణ డిగ్రీ, పీజీ కళాశాల నందు కళాశాల చైర్మన్ జి రామకృష్ణ రెడ్డి, డైరెక్టర్ జి హేమంత్ రెడ్డి ఆధ్వర్యంలో నేషనల్ మ్యాథమెటిక్స్ డేను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు పోటీలను నిర్వహించారు. **బనగానపల్లె :** పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దస్తగిరి అధ్యక్షతన గణిత దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా రామానుజన్ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **ఆళ్లగడ్డ :** పట్టణంలోని గౌతమ్ మోడల్ హైస్కూల్లో కరస్పాండెంట్ విక్టర్ బాబు, ప్రిన్సిపల్ ప్రశాంతిల ఆధ్వర్యంలో, అపుస్మ నంద్యాల డివిజన్ అధ్యక్షులు టి అమీర్ బాష పాల్గొని రామానుజన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో గణిత శాస్త్ర ఉపాధ్యాయులు లక్ష్మారెడ్డి, చంద్రావతి, శశిరేఖ, పీరారెడ్డీ పాల్గొన్నారు. **బేతంచర్ల :** మండలంలోని ముద్దవరం గ్రామం మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల నందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బలరాముడు ఆధ్వర్యంలో శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఉపాధ్యాయులు ఎస్ అజాంబెగ్, శేఖర్ శ్రీనివాసులు విద్యార్థులు పాల్గొన్నారు. **చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్లో రుద్రవరం :** రుద్రవరంలోని చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్లో గణిత దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా రామానుజన్ చిత్రపటానికి పాఠశాల కరస్పాండెంట్ జబ్బార్, హెడ్ మాస్టర్ వర ప్రసాద్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడారు. ఉపాధ్యాయులు సరళ, ఉసెని,విజయ,షబానా,మహాలక్ష్మీ,భాగ్య శ్రీ,ఖైరునిస బేగం, సౌజన్య, సునంద, శశి బాయ్ పాల్గొన్నారు. **చాగలమర్రి :** పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో గణిత దినోత్సవాన్ని జరిపారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు కోటయ్య మాట్లాడారు. విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వపు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేసారు. కార్యక్రమం లో గణిత ఉపాధ్యాయులు రవీంద్రా రెడ్డి, వెంకట రాముడు, మహబూబ్ బాషా,ప్రవీణా కుమారి,తదితరులు పాల్గొన్నారు. **కోవెలకుంట్ల :** పట్టణంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవం నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారి ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు తిమ్మారెడ్డి పాల్గొని రామానుజన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడా రు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రామకృష్ణయ్య, నాగ శేషుడు, నీరజ, జి .జ్యోతి, సుగుణ,మల్లికార్జున, హుస్సేనయ్య, తిరుపతిరెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, శివ శంకర్ రెడ్డి పాల్గొన్నారు. **పాణ్యం :** మండలంలోని ప్రభుత్వ, ఆదర్శ పాఠశాలల్లో గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. విజయానికేతన్ పాఠశాల కరస్పాండెంట్ విజయకుమార్ రెడ్డి మాట్లాడుతూ ఆర్యబట్ట,భాస్కర ఆచార్య తరువాత శ్రీనివాస రామానుజన్ చేసిన గణిత సేవకు ప్రపంచం నివ్వెరపోయింది అని అన్నారు. లక్ష్మి గాయత్రి స్కూల్ చిన్నారులు గణిత క్లబ్ నిర్వహించి చూపరులను ఆకట్టుకున్నారు.ఆదర్శ పాఠశాలలో మాథ్స్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు. గణిత క్లబ్ ఏర్పాటు చేసిన చిన్నారులను గాయత్రి స్కూల్ కరస్పాండెంట్ సురేష్ ప్రశంసించారు. **ఆళ్లగడ్డ:** పట్టణంలోని ఇండియన్ గ్లోబల్ హైస్కూల్లో జాతీయ గణిత దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు దస్తగిరి బాషా, కరస్పాండెంట్లు వెంకటేశ్వర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, నాగరాజు, శేఖర్, శ్రీనివాసాచారి, మహేశ్వర్ రెడ్డి తదితరులు రామానుజన్ చిత్రపటానికి నివాళు లు అర్పించారు. ఉపాధ్యాయులు నాగేంద్ర, జర్మన్ పాల్గొన్నారు.



బాల అకాడమిలో..



ఇండియన్ గ్లోబల్ హైస్కూల్లో



చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్లో



చాగలమర్రి : రామానుజన్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం



శ్రీ రామకృష్ణ డిగ్రీలో



పాణ్యం :



పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు